

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 15 | విజయవాడ, గురువారం 15 ఆగస్టు 2024 | 10 + 8 పేజీలు వెల : 5. 50


Vol No | Vijayawada, Thursday 15 August 2024 | Rs



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే

భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంగా అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం

మొదటి విడతలో భాగంగా 100 అన్న క్యాంటీన్లు నేడే ప్రారంభం



రూ. 5 లకే అద్భుత భోజనం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే

15 ఆగష్టు, 2024, మ. 12:30 గం.లకు, గుడివాడలో

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు.
ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు అన్నార్తులకిచ్చే ఆహార వరాలు



జారీ చేసినవారు: డైరెక్టర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

బదిలీల పేరిట ఫేక్ జిఓ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైందన్న వార్తల నేపథ్యంలో బుధవారం జారీ అయిన నకిలీ జిఓ కలకలం రేపింది. ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జయంత్‌రెడ్డి పేరుతో ఈ నకిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసలైన ఉత్తర్వుల మాదిరే ఉండటంతో విస్తృతంగా ప్రచారం అయ్యాయి. ఉద్యోగులకు సంబంధించిన అనేక సామాజిక మాధ్యమాల్లో సైతం ఈ నకిలీ జిఓ ప్రత్యక్షమైంది. ఉద్యోగులు ఒకరికొకరు షేర్ చేసుకోవడంతో పాటు, బదిలీ దరఖాస్తులు చేసుకోవడానికి సైతం సిద్ధమైనారు. బుధవారం ఉదయం నుండి జిఓ చలామణిలో ఉన్నప్పటికీ ఆర్థికశాఖ ఉద్యోగులు కూడా ఏమాత్రం అనుమానం వ్యక్తం చేయకపోవడం గమనార్హం. చివరకు ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లడంతో వారు నకిలీదని తేల్చారు. ప్రజాశక్తితో మాట్లాడిన ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ ఈ విషయాన్ని ధృవీకరించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం బుధవారం ప్రకటన విడుదల చేసింది. అక్టోబరు ఒకటి నాటికి ఓటర్లుగా అర్హులయ్యే వారి పేర్లను జాబితాలో చేర్చేలా సవరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఇసి ప్రకటించింది. 2025 జనవరి ఒకటి నాటికి తుది ఓటర్ల జాబితా ప్రకటన కోసం ప్రకియను ప్రారంభించేలా ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 20 నుంచి ఇసి ప్రారంభించనుంది. ఇక అక్టోబరు 28 వరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని పేర్కొంది.

ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్

- సిఎం సమక్షంలో ఎన్‌విివిఎన్‌తో నెడ్‌క్యాప్ ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ భవనాలకు సోలార్ రూఫ్‌టాప్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఎన్‌టిపిసి విద్యుత్ వ్యాపర్ నిగమ్ లిమిటెడ్ (ఎన్‌విివిఎన్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో బుధవారం సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మొదటి దశలో 300 మెగావాట్ల సోలార్ రూఫ్‌టాప్‌లను ప్రభుత్వ భవనాలకు ఎన్‌విివిఎన్ ఏర్పాటు చేయనుంది. దీనివల్ల ప్రభుత్వ శాఖలకు విద్యుత్ బిల్లు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 25 ఏళ్లపాటు ఈ ప్యానల్స్ ఉంటాయని, నిర్వహణ మొత్తం ఎన్‌విివిఎన్ చూసుకుంటుందని పేర్కొంటున్నాయి.

దీనివల్ల ఏడాదికి రూ.118.27 కోట్లు చొప్పున ఆదా అవుతుందని, 25 ఏళ్లకు రూ.2,957 కోట్లు ఆదా అవుతుందని వెల్లడించాయి. సోలార్ రూఫ్‌టాప్ వల్ల ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల కార్బన ఉద్గారాలను తగ్గించవచ్చునని తెలిపాయి. ఈ ఎంఒయు కార్యక్రమంలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఎన్‌టిపిసి సిఎమ్‌డి గూర్‌దీప్ సింగ్, ఎన్‌విివిఎన్ సిఇఒ రేణు నారంగ్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు చూపిస్తున్న అధికారులు

పిఎం సూర్యఘర్ అమలుకు చర్యలు : మంత్రి గొట్టిపాటి

'ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్ట్ మజిలీ యోజన' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు విద్యుత్ వినియోగదారులను, ప్రభుత్వ విభాగాలను భాగస్వాములు చేయాలని విద్యుత్ సంస్థలను ఆదేశించారు. ఈ పథకంపై రూపొందించిన పోస్టరును, కరపత్రాలను సచివాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ పథకంపై అవగాహన పెంచేందుకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని ఇపిడిసిఎల్ సిఎమ్‌డి ఐ పృథ్వీతేజ్ తెలిపారు.

గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడులకు అవకాశాలు : జెన్‌కో ఎమ్‌డి

గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అవకాశాలు ఉన్నాయని జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు తెలిపారు. ఆస్ట్రేలియా కాన్సిల్ జనరల్ సెలాయి జాకి, డిప్యూటీ కాన్సిల్ జనరల్ డేవిడ్ ఈగల్‌స్టాన్ విజయవాడలోని విద్యుత్ సౌదలో చక్రధర్‌బాబుతో సమావేశమయ్యారు. పవన, సౌర, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించారు.

వైద్య రంగంలో పిపిపి ఆందోళనకరం

- ముఖ్యమంత్రికి ప్రజారోగ్యవేదిక లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్యారోగ్య రంగంలో పిపిపి పద్ధతిని ప్రవేశపెట్టాలనే నిర్ణయం ఆందోళన కలిగిస్తోందని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజా ఆరోగ్యవేదిక లేఖ రాసింది. ఈ మేరకు లేఖను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావు బుధవారం మీడియాకు విడుదల చేశారు. పిపిపి మోడల్‌లో హెల్త్‌కేర్ సేవలను ఏర్పాటు చేయడాన్ని పరిశీలిస్తున్నట్లు, అందుకు అవసరమైన భూమిని, సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని మీడియా నివేదికల ద్వారా తెలుసుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచాలనే ఉద్దేశం చాలా ప్రశంసనీయమని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును నిజంగా మెరుగుపరచడానికి పరిగణించాల్సిన అనేక అంశాలను పరిశీలించాలని సిఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి బడ్జెట్లో గణనీయమైన మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాల నిర్వహణకు, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడానికి అది అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం అత్యవసరమని వివరించారు. పౌరులందరికీ ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో కీలకమైన ఆస్పత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లను నిర్మించడంతోపాటు ఉన్న కేంద్రాలను అభివృద్ధి చేయాలని కోరారు. గత ప్రభుత్వం వైద్య విద్యలో అమలు చేసిన ఫీజుల విధానం చాలా మంది విద్యార్థులకు అవరోధంగా మారిందని, దాన్ని తగ్గించాలని కోరారు. దీనివల్ల ఎక్కువ మంది పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ నిపుణుల లభ్యత పెరుగుతుందని వివరించారు. స్థానిక కమ్యూనిటీ స్థాయిలో వైద్య కేంద్రాలను నెలకొల్పడంతోపాటు నిధులు కేటాయించడం ద్వారా అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉంచొచ్చని వివరించారు. దీనికోసం శాశ్వత ప్రాతిపదికన పారామెడికల్ సిబ్బందిని తక్షణమే నియమించడం అవసరమని తెలిపారు. ఆరోగ్య రంగంలో పిపిపి పద్ధతి విజయవంతం కాలేదని, ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే ఎక్కువ మందికి సక్రమంగా వైద్యం అందుతుందని తెలిపారు.

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని పిపిపి ప్రతిపాదనను పునఃపరిశీలించాలని కోరారు. పిపిపి మోడల్ ప్రైవేటు రంగానికి ఉపయోగం తప్ప ప్రజల శ్రేయస్సుకు ఉపయోగం లేదని పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో సరైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రైవేటు వైద్య రంగం పూర్తిగా విఫలమైందని, ప్రజల ఆర్థిక బలహీనతలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రభుత్వాలు ఇప్పుడు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించాయని వివరించారు. ప్రైవేటు వ్యవస్థ కోసం ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆరోగ్య వ్యవస్థను వనరులను మళ్లించకూడదని పేర్కొన్నారు.

సిపిఎం నుండి ఆర్.రఘు బహిష్కరణ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాజకీయ విధానం, కార్యక్రమంపై విభేదాలున్నాయనే నెపంతో పార్టీలో విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆర్.రఘును సిపిఎం ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తూ ఆ పార్టీ కష్ణా జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కృష్ణా జిల్లా ఉయ్యూరులో బుధవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశం ఈ మేరకు తీర్మానించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, జిల్లా కార్యదర్శిగా ఉన్న పరిచయాలను ఉపయోగించుకొని పార్టీని నష్టపరిచే చర్యలకు రఘు పాల్పడుతున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. రఘు లేవనెత్తిన విషయాలను ఆయనతోనే చర్చించి సరిదిద్దేందుకు పార్టీ పలు ప్రయత్నాలు చేసిందని, కానీ వాటిని సరిదిద్దుకోకపోగా పార్టీ విచ్ఛిన్న కార్యకలాపాలు తీవ్రతరం చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరించాలని జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారని నరసింహారావు తెలిపారు.

విస్తృతంగా డ్రోన్ టెక్నాలజీ

- మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రోడ్లు, భవనాల శాఖతో పాటు పారిశుధ్య నిర్వహణ, సాగునీటి పారుదల, వ్యవసాయం, మైనింగ్ తదితర శాఖల్లో డ్రోన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో డ్రోన్ కంపెనీలకు చెందిన ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దిశలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. రానున్న కాలంలో డ్రోన్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కంపెనీలకు చెందిన ప్రతినిధులు మనోజ్, ప్రవీణ్ కుమార్‌లు డ్రోన్ టెక్నాలజీతో పనులను ఎలా సులభతరం చేయవచ్చో వివరించారు.

మంత్రి జనార్ధన్‌రెడ్డిని కలిసిన ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ ఎమ్‌డి దినేష్ కుమార్

ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ ఎమ్‌డి దినేష్‌కుమార్ బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కలిసి ఎపిఎస్‌ఎఫ్‌ఎల్‌లో తీసుకురావాల్సి మార్పులు, చేర్పులపై వివరించారు.

త్వరలో నామినేటెడ్ పోస్టులు

- కార్యకర్తలతో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెరిట్ ప్రకారం నామినేటెడ్ పోస్టులు త్వరలో ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. టిడిపి గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయన మాట్లాడారు. హర్‌ఘర్ తిరంగాలో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం అనంతరం అంచెలంచెలుగా దేశాన్ని నాయకులు చేసిన అభివృద్ధిని కొనసాగించాలని చెప్పారు. గురువారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేశామని, డిఎస్‌సి నిర్వహణకు ముందడుగు వేశామని అన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసినవారిని ఆదుకునేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే సదుపాయం త్వరలో కల్పిస్తామని అన్నారు. ఆన్‌లైన్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ప్రజలకు అందిస్తున్న ఉచిత ఇసుక పాలసీపై వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. నది నుంచి ఇసుక తీయడానికి, సీనరేజ్, రవాణాకు మాత్రమే లబ్ధిదారులు నగదు చెల్లించాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉంటేనే మనం మళ్లీ గెలవగలమని, అధికారంలో కొనసాగితేనే అభివృద్ధి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చునని, సుపరి పాలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్నారు.



మంగళగిరి ఎయిమ్స్‌లో నిరసన తెలుపుతున్న వైద్యులు

మెడికో హత్యపై వెల్లువెత్తిన నిరసనలు

- దుండగులను కఠినంగా శిక్షించాలని వైద్యుల డిమాండ్

ప్రజాశక్తి-యంత్రాంగం

కోల్‌కతాలోని ఆర్‌జి కార్ వైద్య కళాశాల ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలిపై లైంగిక దాడి, హత్యను నిరసిస్తూ నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. పలు జిల్లాల్లో వైద్యులు, వైద్య విద్యార్థులు బుధవారం నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. ఈ దారుణానికి పాల్పడిన దుండుగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు, వైద్య విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన వారిని వెంటనే చట్ట ప్రకారం శిక్షించడంతోపాటు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సాధారణ సేవలకు మాత్రమే స్టేటస్కోప్ డౌన్ చేస్తున్నామని, అత్యవసర సేవలను సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. మంగళగిరి గణపతినగర్‌లోని ఇందిరానగర్ యుపిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెల్త్ సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. విశాఖలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు ఎఎంసి నుంచి కెజిహెచ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. నిందితులను కఠినంగా కఠినంగా శిక్షించాలని ఆంధ్ర మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.పృధ్వీ డిమాండ్ చేశారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు మెడికల్ కాలేజీ నుండి బాలాజీ కాలనీ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. తిరుపతి, శ్రీకాళహస్తిలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.

ఆర్‌టిసి గ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఎన్‌ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిలోని అన్ని డిపోల పరిధిలో వున్న గ్యారేజీ సిబ్బంది, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్(ఎన్‌ఎంయు) డిమాండ్ చేసింది. బుధవారం విజయవాడలో గ్యారేజీ, నాన్ ఆపరేషన్ ఉద్యోగులతో ఎన్‌ఎంయు సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎన్‌ఎంయు రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావులు మాట్లాడారు. గ్యారేజ్‌లలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బస్సుల నిర్వహణకు అవసరమైన విడిబాగాలను అందుబాటులో వుంచాలన్నారు. అలాగే కనీస సౌకర్యాలను మెరుగు పర్చాలన్నారు. ఈ సమస్యలపై ఆర్‌టిసి యజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఎంయు నాయకులు శ్రీనివాసరాజు, పివి శివారెడ్డి, నాగరాజు, రామారావు, అంజయ్య, ప్రసాద్, అనంతరాములు పాల్గొన్నారు.

తుంగభద్రకు తాత్కాలిక గేటు!

- ఐదు ప్లేట్లుగా నిర్మాణం
- మూడు సంస్థల్లో సాగుతున్న పనులు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ వద్ద తుంగభద్ర జలాశయాన్ని 1954లో నిర్మించారు. ఈ డ్యామ్ 19వ గేట్ ఈ నెల 10న రాత్రి 11 గంటల సమయంలో చైన్‌లింక్ తెగిపోవడంతో ఊడిపోయి వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆ గేటు ద్వారా లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. 12వ తేదీ ఉదయం నుంచే నిపుణులు రంగంలోకి దిగారు. కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు, అధికారులు నిర్ణయించారు. అందుకు సిడబ్ల్యుసి నుంచి ఆమోదం లభించింది. డ్యాము గేట్ల నిపుణులు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో పనులను ప్రారంభించారు. ప్రస్తుతం గేటు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గేటు పొడవు 60 అడుగులు, వెడల్పు 20 అడుగులు. మొత్తం గేటును ఒకేసారి తయారు చేయడం సాధ్యం కాదని భావించిన అధికారులు ఐదు ప్లేట్లుగా గేటు ఫ్యాబ్రికేషన్ పనులు చేస్తున్నారు. ఆ పనులు మూడు సంస్థల్లో సాగుతున్నాయి. మూడు ప్లేట్లను బళ్లారిలోని జిందాల్ స్టీల్స్, ఒక ప్లేటును హిందుస్థాన్ కంపెనీ, మరో గేటును హోస్పేటలోని నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ చేస్తున్నాయి. 12 అడుగుల నీటి ప్రవాహం ఉండగానే గేట్లను అమర్చాలని అధికారులు నిర్ణయించారు. అలా అమర్చగలిగితే జలాశయంలో 60 టిఎంసిల నీటిని నిల్వ చేయవచ్చని యోచిస్తున్నారు. నీటి ప్రవాహం ఉన్న సమయంలో గేటును అమర్చడం కష్టమని, అయినా సాహసం చేస్తున్నామని చెబుతున్నారు. కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఐదు ప్లేట్లను ఉంచి వెల్డింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించారు. సిబ్బంది, కార్మికులు నీటిలోకి దిగేందుకు వీలుగా ప్రత్యేక ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేయనున్నారు. తాత్కాలిక గేటును అమర్చడానికి రెండు క్రేన్లను వినియోగించనున్నారు. వాటిని ఇప్పటికే డ్యాము వద్ద సిద్ధంగా ఉంచారు. గేటు అవతలి వైపు సపోర్టుగా ఉండే కౌంటర్ వెయిట్‌కు వెల్డింగ్ పనులు బుధవారం చేపట్టారు. గేటు ప్లేట్ల ఫ్యాబ్రికేషన్ పనులు పూర్తి అయితే గురువారం వాటిని అమర్చే ప్రయత్నం చేస్తామని అధికారులు చెబుతున్నారు. మూడు రోజుల్లో గేటు అమర్చే పనులు పూర్తి చేసేందుకు అవకాశం ఉందని అంటున్నారు.

ఇప్పటికే 20 టిఎంసిలు వృథా

జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా, డ్యాం గేటు కొట్టుకుపోయినప్పుడు జలాశయ నీటి నిల్వ 104.182 టిఎంసిలుగా ఉంది. ప్రస్తుత నీటి నిల్వ 83.74 టిఎంసిలకు పడిపోయింది. గేటు కొట్టుకుపోయినప్పటి నుంచి ఇప్పటి వరకూ 20.442 టిఎంసిల నీరు దిగువకు పోయింది. మొత్తంగా 40 టిఎంసిల వరకూ నీటిని కిందకు వదిలితే డ్యాం గేటు ఏర్పాటు పనులు చేసేందుకు వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం తుంగభద్ర 33 గేట్ల ద్వారా 1,20,097 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 32,924 క్యూసెక్కుల నీరు డ్యాములోకి వచ్చి చేరుతోంది. జలాశయ గరిష్ట నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుత 1627.15 అడుగులు ఉంది.




జలాశయం వద్ద సిద్ధంగా ఉంచిన క్రేన్లు

పంచాయతీ ఖాతాలు ఖాళీ

- స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకూ డబ్బులు లేవు
- ప్రభుత్వం నుంచి రాని నిధులు
- సర్పంచుల డీలా

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవం గ్రామాల్లో ఘనంగా నిర్వహించేందుకు పంచాయతీల వ్యయ పరిమితి పెంచినట్లు ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించడంతో సర్పంచులు ఆనందించారు. పంచాయతీలకు ఈ మేరకు నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆశించారు. అయితే, ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో డీలాపడ్డారు. ఐదు వేలలోపు జనాభా కలిగిన పంచాయతీలు రూ.10 వేలు, ఐదు వేలు పైబడి జనాభా కలిగిన పంచాయతీలు రూ.25 వేలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఖర్చు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇందుకు పంచాయతీ సాధారణ నిధులు వినియోగించుకోవాలని సూచించింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 969 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో అత్యధిక పంచాయతీలు నిర్వహణకు సరిపడా సాధారణ నిధుల్లేక ఇబ్బందులు పడుతున్నాయి. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచులకు తెలీకుండానే గత ప్రభుత్వం ఖాళీ చేసింది. పవన్ కల్యాణ్ ప్రకటన నేపథ్యంలో నిధులు విడుదలవుతాయని సర్పంచులు ఆశించారు. బుధవారం వరకూ నిధులు విడుదల కాకపోవడంతో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో కొందరు సర్పంచులు పంచాయతీ అధికారులను సంప్రదించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని, నిర్దేశించిన పరిమితి వరకూ ఖర్చు చేసుకోవచ్చని సమాధానం ఇచ్చారు. పంచాయతీలో నిధులుంటే వాడుకోవచ్చని, సొంత నిధులు ఖర్చు చేస్తే నిధులు విడుదలయ్యాక తీసుకోవచ్చని తెలియజేశారు. సొంత డబ్బులు ఖర్చు చేస్తే ఎప్పటికి తిరిగి వస్తాయోనని పలువురు సర్పంచులు మదనపడుతున్నారు. పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరుతున్నారు.



అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి రూ.కోటి విరాళం అందజేశారు. ఎన్‌టిఆర్ ట్రస్టు తరపున ఈ విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఉండవల్లిలోని తన నివాసంలో మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణకు ఇందుకు సంబంధించిన చెక్కును బుధవారం అందజేశారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని భువనేశ్వరి అన్నారు. పేదవాడికి కూడు, గుడ్డ, గూడు అనేది తన తండ్రి ఎన్‌టిఆర్ నినాదమని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్దతుగా ఉండాలనే ఉద్దేశంతో విరాళం అందించినట్లు తెలిపారు. పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని ఆకాంక్షించారు.

టిడిపి 'గ్రీవెన్స్'లో కేంద్ర మంత్రులు

- 17న పెమ్మసాని, 24న రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. ఈ నెల 31 వరకు గ్రీవెన్స్‌లో పాల్గొనే వారి జాబితా విడుదలైంది. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించేందుకు మంత్రులతో పాటు పార్టీ సీనియర్ నేతల జాబితాను టిడిపి కార్యాలయం బుధవారం విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి శనివారం పార్టీ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 17న చంద్రబాబు అందుబాటులో ఉండరని పార్టీ కార్యాలయం తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పాల్గొంటారని పేర్కొంది. ఈ నెల 24న ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పల్లా శ్రీనివాస్ అందుబాటులో ఉంటారు. 31న ముఖ్యమంత్రితో పాటు పల్లా శ్రీనివాస్ ఉంటారు.

వినతులు స్వీకరించిన పార్థసారధి, కిషోర్ కుమార్

టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రీవెన్స్‌లో పౌరసంబంధాలు, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. మాజీ మంత్రులు విడదల రజిని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై పలువురు ఫిర్యాదులు చేశారు. జప్తులో ఉన్న భూములను జోగి రమేష్ కుమారుడు అమ్మారు కాబట్టే అరెస్టు చేశారని పార్థసారధి విలేకరుల సమావేశం విమర్శించారు.

తేదీ	కేంద్ర/రాష్ట్ర మంత్రి	పార్టీ నేత
ఆగస్టు 16		పల్లా శ్రీనివాస్ (రాష్ట్ర అధ్యక్షులు)
ఆగస్టు 17	పెమ్మసాని చంద్రశేఖర్	పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య
ఆగస్టు 19	కె అచ్చెన్నాయుడు	కంభంపాటి రామ్మోహన్, బూరగడ్డ వేదవ్యాస్
ఆగస్టు 20	గుమ్మడి సంధ్యారాణి	కొట్ల సూర్యప్రకాష్
ఆగస్టు 21	అనగాని సత్యప్రసాద్	కెఎస్ జవహర్
ఆగస్టు 22	ఎస్ సవిత	తోటా సీతారామలక్ష్మి
ఆగస్టు 23	పయ్యావుల కేశవ్	పల్లా శ్రీనివాస్
ఆగస్టు 26	మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి	కావలి భారతి
ఆగస్టు 27	డోలా బాలవీరాంజనేయ స్వామి	కిషోర్ కుమార్ రెడ్డి (జాతీయ ప్రధాన కార్యదర్శి)
ఆగస్టు 28	ఎన్‌ఎమ్‌డి ఫరూఖ్	బీదా రవిచంద్ర
ఆగస్టు 29	వాసంశెట్టి సుభాష్	బొల్లినేని రామారావు
ఆగస్టు 30	టిజి భరత్	పల్లా శ్రీనివాస్

సెబీ అక్రమాలపై ఆందోళన

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



అదానీ గ్రూపు కంపెనీల్లో సెబీ ఛైర్మన్‌కు వాటాలు ఉన్నాయనే ఆరోపణలపై సిపిఐ దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. బుధవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిండెన్‌బర్గ్ రిపోర్టు సంచలన అంశాలను బయటపెడుతోందని తెలిపారు. అదానీని మోడీ రక్షిస్తున్నారని, ఆరోపణలు ఎదుర్కొంటున్న సెబీ ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో శక్తిమంతమైన సెబీని మోడీ నిర్వీర్యం చేస్తున్నారని, ఎన్నికల కమిషన్‌ను, ఆర్‌బిఐని అలాగే చేశారని, న్యాయ వ్యవస్థను కూడా మోడీ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి డమ్మీ అయ్యారని, ఈ నేపథ్యంలో అదానీ, సెబీ వ్యవహారంపై దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బంగ్లాదేశ్ ఘటనపై భారతదేశం వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ముజీబుర్ రహ్మాన్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఖండించారు. ప్రస్తుత అధ్యక్షులు యూనస్ మైక్రోఫైనాన్స్‌కు ఆద్యుడని తెలిపారు. అక్కడ జరుగుతున్న ఘటనపై గోరంతలు కొండంతలు చేసి దేశంలో లౌకికవాదాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని తెలిపారు. వయనాడ్ విలయాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరారు. ఢిల్లీలో ఆప్ మంత్రి అతిశీ పతాకావిష్కరణ చేస్తారని సిఎం చెబితే ఎల్‌జి తిరస్కరిస్తున్నారని, ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అంబేద్కర్ పేరుతో సమానంగా జగన్ పేరు ఉండటం సమంజసం కాదని తెలిపారు. ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 15 | విజయవాడ, గురువారం 15 ఆగస్టు 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 15 August 2024 | Rs

అసమ్మతి, విద్వేషాన్ని పారద్రోలాలి !

- విచ్ఛిన్నకర ధోరణులను తిరస్కరించాలి
- సమాజంలో అందరినీ కలుపుకుని పోవాలి
- 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు

7



స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు విద్యుత్ దీపాల అలంకరణతో కాంతులీనుతున్న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం

పాఠకులకు, ప్రకటనకర్తలకు , ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

ప్రజాశక్తి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు -సంపాదకులు

వినేశ్‌కు నిరాశ.. పిటిషన్‌ను కొట్టేసిన కాస్

4

లోపలి పేజీల్లో..



స్టార్టప్ హబ్‌గా రాష్ట్రం

- సమీక్షలో సిఎం చంద్రబాబు
- సైబర్ సెక్యూరిటీకి ప్రత్యేక శాఖ

గనుల రాయల్టీని రాష్ట్రాలు క్లెయిమ్ చేసుకోవచ్చు

- సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పు

22న విశాఖ ఉక్కులో నిరసన


- పరిరక్షణ పోరాట కమిటీ వెల్లడి
- సెప్టెంబర్‌లో రాస్తారోకోలు

టిడిపి నాయకుడు దారుణ హత్య

- కర్నూలు జిల్లాలో దుండగుల ఘాతుకం

స్టార్టప్ హబ్‌గా రాష్ట్రం

- సమీక్షలో సిఎం చంద్రబాబు
- సైబర్ సెక్యూరిటీకి ప్రత్యేక శాఖ



ఐటి శాఖపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్, అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఆర్‌టిజిఎస్ విభాగాలపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ దిశలో సమగ్ర ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటి, ఇతర ఎడ్యుకేషన్ సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటినా రాష్ట్రానికి తీసుకురావాలన్నారు. అదే విధంగా వివిధ ఐటి కంపెనీలు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. దీనిని ఉపయోగించుకుని వాటిని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ- టెస్టింగ్ పార్కుఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలన్నారు.

పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్‌ను రూపొందించి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించిందన్నారు. ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు రిలయెన్స్ సంస్థ ఆలోచన చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సిసి కెమెరాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ, ఏ ఘటన జరిగినా గుర్తించి సకాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐటి ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సిఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్ర, ఎపి ఫైబర్‌నెట్ ఎమ్‌డి దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకకు ఎఐ

ఇసుక సరఫరాను మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ)ను వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సిఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆయన గనుల శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐఎను సమర్థవంతంగా వినియోగిచడం ద్వారా అక్రమ తవ్వకాలు, రవాణా, అనధికార నిల్వలను నిరోధించవచ్చని చెప్పారు. అక్రమాలు జరుగుతున్న వెంటనే అలెర్ట్ మెసేజ్‌లు వచ్చే విధంగా ఎఐ సాంకేతికతను నూతన ఇసుక విధానంలో వినియోగించాలన్నారు. ఇసుక సరఫరాను ఎప్పటికప్పుడు నియంత్రించేలా రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. దీని ద్వారా ఎప్పటి సమస్యలను అప్పుడే పరిష్కరిం చాలని చెప్పారు. ఇసుక బుకింగ్, రవాణాలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు జిల్లా ఎస్‌పిలు, కలెక్టర్‌లు జిల్లా విజిలెన్స్ కమిటీలను పర్యవేక్షిస్తుండాలన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలకు ఉచిత ఇసుక వాహనం అనే బ్యానర్‌లను రాయించాలన్నారు. ప్రతి వాహ నానికి జిపిఎస్‌ను అనుసందానించాలన్నారు. మధ్య దళారులు ప్రమేయం లేకుండా ఇసుక కావాల్సిన వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో బుకింగ్ చేసుకుంటే నేరుగా ఇంటికి ఇసుక రావాలన్నారు. ఈ అంశంపై ఎప్పటికప్పుడు థర్డ్ పారీతో ఆడిట్ చేయించాలని అన్నారు. అలాగే రీచ్‌లో రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. వాహనాల కేటాయింపు, బుకింగ్‌లకు సంబంధించి పారదర్శకత పాటించాలన్నారు. అక్రమాలకు తావివ్వద్దన్నారు. ప్రజల సంతృప్తి చెందేలా ఇసుక రవాణా వుండాలన్నారు. ప్రజలకు సమస్యలు వస్తే 18005994599 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

వినేశ్‌కు నిరాశ

- పిటిషన్‌ను కొట్టేసిన కాస్



పారిస్: పారిస్ ఒలింపిక్స్ మహిళల కుస్తీ ఫైనల్లో తనపై అనర్హత వేటు వేయడంపై ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ చేసుకున్న అప్పీలును 'కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్'(కాస్) బుధవారం కొట్టేసింది. 29 ఏళ్ల ఫొగాట్ 100గ్రాముల అధిక బరువు కారణంగా మహిళల 50 కిలోల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ స్వర్ణ పతక పోరు జరిగే రోజు ఉదయానికి వంద గ్రాముల అధిక బరువు కలిగి వున్నారంటూ గత వారం ఆమెను ఫైనల్‌కు డిస్క్వాలిఫై చేసిన సంగతి తెలిసిందే. బిజెపి ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు లైంగిక వేధిపులకు వ్యతిరేకంగా ఆమె మరికొందరు ఒలింపిక్ పతక విజేతలు ఢిల్లీ వీధుల్లో ఆందోళన చేయడమే నేరమైందా? అన్న భావనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఒలింపిక్స్ ఫైనల్లో ఆమెపై అనర్హత వేటు వేయడంపై పార్లమెంటులో ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాయి. అయినా, కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మన్ను తిన్న పాములా మిన్నకుండిపోయింది. వినేశ్ ఫొగాట్‌కు జరిగిన అన్యాయంపై ప్రధాని నరేంద్ర మోడీ ఇంతవరకు నోరు విప్పకపోవడం గమనార్హం. ఫొగాట్ అప్పీలుపై ఒలింపిక్స్ ముగిసేలోపు తీర్పు వెల్లడిస్తామని ప్రకటించిన ఆర్బిట్రేషన్ కోర్టు ఆ తర్వాత వాయిదాలు వేసుకుంటూ వచ్చింది. ఒలింపిక్స్ ముగిసిన నాలుగు రోజులకు తీరికగా ఈ తీర్పునిచ్చింది. వినేశ్ ఫొగాట్‌కు మద్దతుగా కోల్‌కతా, పంజాబ్‌తోపాటు దేశవ్యాప్తంగా పలుచోట్ల ర్యాలీలు జరిగాయి. వినేశ్ ఫొగాట్‌ను ప్రభుత్వం కావాలనే పతకం దక్కకుండా చేసిందంటూ ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి.

గనుల రాయల్టీని రాష్ట్రాలు క్లెయిమ్ చేసుకోవచ్చు

సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గనుల రాయల్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాల హక్కును బలోపేతం గావించేలా బుధవారం సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది. గనుల నుంచి వసూలు చేసిన రాయల్టీని తిరిగి క్లెయిమ్ చేసుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం నొక్కి చెప్పింది. 2005 ఏప్రిల్ ఒకటి నుంచి వీటిని క్లెయిమ్ చేసుకోవచ్చు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశల వారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ధర్మాసనం 1957 నాటి మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) చట్టం నుండి స్వతంత్రంగా మైనింగ్ భూములు, క్వారీలపై పన్ను విధించే రాష్ట్రాల అధికారాన్ని సమర్థించింది. ఖనిజాలపై పన్ను విధించడంపై కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాన్ని పరిష్కరించింది. ఫెడరలిజం పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా పన్నులు విధించే రాష్ట్రాల హక్కులను రక్షించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నొక్కి చెప్పింది. దీంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం అయింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సుప్రీం రాజ్యాంగధర్మాసనాన్ని ఆశ్రయించాయి. ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్‌సి శర్మ, జస్టిస్ ఎజి మసిహ్‌తో కూడిన తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని, గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వరంగ కంపెనీలే రూ. 70 వేల కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పిఎస్‌యు)లకు తీరని దెబ్బ అంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. దీనిపై ఇటీవల వాదనలు పూర్తి చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసి బుధవారం వెల్లడించింది. ఈ తీర్పుతో ఒరిస్సా, జార్ఖండ్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ లబ్ధి చేకూరనుంది.

సీనియర్ ఐపిఎస్‌లకు షాక్

- వెయిటింగ్‌లో వున్నా రోజూ హెడ్‌క్వార్టర్స్‌కు రావాల్సిందే
- 16 మందికి డిజిపి మెమో

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక వెలుగు వెలిగిన సీనియర్ ఐపిఎస్‌లకు టిడిపి కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. డిజి స్థాయి అధికారులైన పిఎస్‌ఆర్ ఆంజనేయులు, పివి సునీల్‌కుమార్, అడిషనల్ డిజి స్థాయిలో వున్న ఎన్ సంజయ్‌తో కలిపి మొత్తం 16 మంది సీనియర్ ఐపిఎస్‌లకు డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం మెమో ఇచ్చారు. వెయిటింగ్‌లో వున్నా.. ప్రతిరోజూ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు వచ్చి సంతకం చేసి ఉదయం పది నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో ఉండాలని మెమోలో పేర్కొన్నారు. సాయంత్రం రిజిష్టర్‌లో సంతకం చేసి వెళ్లాలన్నారు. కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, సి విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, వై రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, పి జాషువా, కృష్ణకాంత్ పటేల్, జి పాలరాజు తదితరులకు డిజిపి మెమో ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పిఎస్‌ఆర్ ఆంజనేయులు, సిఐడి చీఫ్‌గా పివివి సునీల్‌కుమార్, ఎన్ సంజయ్, సిట్ అధికారిగా కొల్లి రఘునాథ్‌రెడ్డి ఏకంగా చంద్రబాబుపైనే కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని టిడిపి సీరియస్‌గా తీసుకుంది. అలాగే పలు జిల్లాల్లో ఎస్‌పిలుగా పనిచేసిన ఐపిఎస్ అధికారులు, ఐజిలు, డిఐజిలుగా పనిచేసిన సీనియర్ ఐపిఎస్‌లు కేవలం వైసిపి కోసమే పని చేస్తున్నట్లుగా ఆరోపించిన టిడిపి అధికారంలోకి రాగానే వారందరికీ పోస్టింగు ఇవ్వకుండా పక్కన పెట్టేసింది. ఐపిఎస్‌ల బదిలీల సందర్భంగా వారంతా డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించింది. అయితే వెయిటింగ్‌లో వున్న అధికారులంతా హెడ్‌క్వార్టర్స్‌కు రాకుండా, సొంత పనులపై బయట తిరుగుతున్నారనే సమాచారంతో ప్రభుత్వం వారిని రోజూ కార్యాలయానికి రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.

యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ఐజిగా రవికృష్ణ

ఇన్నాళ్లూ కేంద్ర డిప్యూటేషన్‌లో వుండి రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చిన సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం నూతన బాధ్యతలు అప్పగించింది. ఆకే రవికృష్ణకు పోలీస్ ఆర్గనైజేషన్ ఐజిగా పోస్టింగు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కు బాధ్యతలు చేపట్టాల్సిందిగా బుధవారం నాడు విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

22న విశాఖ ఉక్కులో నిరసన

- పరిరక్షణ పోరాట కమిటీ వెల్లడి
- సెప్టెంబర్‌లో రాస్తారోకోలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు, చిత్రంలో ఆదినారాయణ, రాజశేఖర్

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 22న స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నామని, సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహిస్తామని, ఆయా కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మూడున్నరేళ్లుగా స్టీల్‌ప్లాంట్ విక్రయానికి సన్నాహాలు చేస్తూ ఉత్పత్తి కుంటుపడే విధంగా కుట్రలు పన్నుతోందని ధ్వజమెత్తారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ఇటీవల స్టీల్‌ప్లాంట్‌లో పర్యటించి ప్రయివేటీకరణ చేసే ప్రసక్తే లేదని, పూర్తి సామర్థ్యంతో పనిచేయించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినా అది నెరవేరలేదన్నారు. గతేడాది దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్లకు అత్యధిక లాభాలు వచ్చాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నేటి వరకూ రూ.54380 కోట్లను పన్నులు, డివిడెండ్ల రూపంలో చెల్లించిందన్నారు. ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించాలని మాత్రమే అన్ని కార్మిక సంఘాలు కోరుతున్నాయని స్పష్టం చేశారు. సొంత గనులను 30 సంవత్సరాల నుంచి సమకూర్చకపోవడం దారుణమన్నారు. దీనివల్ల ప్రతి సంవత్సరం మిగిలిన స్టీల్‌ప్లాంట్ల కంటే అదనంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రగతిలో పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు, అధికారులు కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ఒక కార్మికుడిని కూడా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కొత్తగా ఉద్యోగంలోకి తీసుకోలేదన్నారు. 5 వేల మందికిపైగా కార్మికులు, ఆఫీసర్లు ఇప్పటికి రిటైర్ అయ్యారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేసి ఉత్పత్తిని 45 శాతానికి తగ్గించడం వల్ల సుమారు రూ.4 వేల కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. మరో ఛైర్మన్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులలో 30 శాతం మందిని, పర్మినెంట్ కార్మికుల్లో మూడు వేల మందిని విఆర్‌ఎస్ పేరుతో తొలగించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. విఆర్‌ఎస్ ఇవ్వడానికి రూ.1400 కోట్లు కేటాయించారని తెలిపారు. ముడి ఇనుప ఖనిజం కొనుగోలు చేయడానికి డబ్బులు లేవనే సాకుతో ఉత్పత్తి తగ్గిస్తున్నారని మండిపడ్డారు. స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. సమావేశంలో పోరాట కమిటీ నాయకులు వరసాల శ్రీనివాసరావు, నీరుకొండ రామచంద్రరావు, సురేష్‌బాబు, పంచదార్ల ఉగ్రం, తదితరులు పాల్గొన్నారు.

కేరళకు హై అలెర్ట్

- రానున్న 72 గంటల్లో విస్తారంగా వర్షాలు
- ఐఎండి హెచ్చరిక

తిరువనంతపురం : కేరళ అంతటా రానున్న 72 గంటల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతవరణ శాఖ (ఐఎండి) బుధవారం హెచ్చరించింది. రాష్ట్రంలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాలకు ఐఎండి ఆరెంజ్, ఎల్లో అలర్ట్ ప్రకటించగా, రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాలను రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచుతున్నట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. వయనాడ్ విపత్తును దృష్టిలో ఉంచుకుని . కేరళ ప్రభుత్వం పలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంది. హైరేంజ్‌లు, కొండ ప్రాంతాలను నిశితంగా పర్యవేక్షించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున వయనాడ్ జిల్లాలోని పుత్తుమలలో నివాసితులను ముందస్తు జాగ్రత్తగా సహాయక శిబిరానికి తరలించినట్లు తెలిపారు.

ఇళ్ల బిల్లులకు పచ్చ జెండా!

- ఆరేళ్లుగా నాలుగు లక్షల మందికి పెండింగ్
- బకాయిలు చెల్లించేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం అంగీకారం
- క్షేత్రస్థాయి సర్వే చేపడుతున్న సర్కారు



శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం అల్లినలో సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించుకుని బిల్లుల కోసం ఎదురుచూస్తున్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. వారికి బకాయి పడిన డబ్బులను ఇచ్చేందుకు నిర్ణయించింది. కేబినెట్ భేటీ, ఉన్నతాధికారులతో గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిల్లులు చెల్లించనున్నట్లు సూచనప్రాయంగా తెలిపిన విషయం విదితమే. 2017-19 కాలంలో ఎంతమంది ఇళ్లు నిర్మించుకున్నారు, అవి ఏయే దశల్లో ఉన్నాయి, వారికి ఎంతెంత చెల్లింపులు జరిగాయన్న అంశాలపై సర్వే చేయాలని నిర్ణయించింది. దీంతో, గృహనిర్మాణ శాఖ, సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే చేసి లబ్ధిదారుల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 2017-19 కాలంలో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద సుమారు నాలుగు లక్షల మందికి గృహాలు మంజూరయ్యాయి. వీటిలో బిసిలకు రూ.1.50 లక్షలతో ఒక స్కీం కాగా, రూ.2 లక్షలతో ఎస్‌సిలకు మరొకటి ఉన్నాయి. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ సొంత డబ్బులతో పునాదులు, రూఫ్ లెవల్ పనుల వరకు చేపట్టారు. తమ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో పనులు మధ్యలో ఆపేశారు. కొందరికి పునాదులకు రూ.10 వేలు, 15 సిమెంట్ బస్తాలు వచ్చాయి. ఆ తర్వాత ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం, ఆ ఎన్నికల్లో టిడిపి ఓడిపోవడంతో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.

బిల్లుల చెల్లింపుపై వైసిపి ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ లబ్ధిదారులు కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోవడంతో మిన్నకున్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.వెయ్యి కోట్లకుపైగా బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో రూ.54 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయి. సర్వే పూర్తయితే బకాయిలపై స్పష్టత వస్తుందని అధికారులు చెప్తున్నారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు వెరిఫికేషన్

టిడిపి హయాంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించేందుకు తొలుత వైసిపి ప్రభుత్వం నిరాకరించింది. లబ్ధిదారుల నుంచి ఒత్తిళ్ల, ప్రజాప్రతినిధుల వినతులను పరిగణనలోకి తీసుకొని బిల్లులు చెల్లించేందుకు అంగీకరించింది. టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించింది. అర్హులను గుర్తించేందుకు 2022 డిసెంబర్‌లో గృహనిర్మాణ శాఖ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే చేయించింది. వారంతా అర్హులేనని అధికారులు నిర్ధారించారు. గతేడాది జూన్‌లోనూ మరోసారి పరిశీలించారు. అందులోనూ వారు అర్హులేనని తేల్చారు. సర్వేలు చేసినా లబ్ధిదారులకు డబ్బులు చెల్లించలేదు.

అప్పు చేసి ఇల్లు కట్టాను

నేను 2018లో ఇల్లు నిర్మించుకున్నాను. అప్పట్లో ప్రభుత్వం 1.50 లక్షలతో ఇల్లు మంజూరు చేసింది. నాకు రూ.19,290 మాత్రమే ఇచ్చారు. అప్పు చేసి ఇళ్లు కట్టాను. ఇంకా నాకు రూ.1.30 లక్షలు రావాల్సి ఉంది.

- ఎల్.చంద్రమ్మ, అల్లిన గ్రామం

సర్వేలే మిగిలాయి

ఇళ్లు కట్టి ఆరేళ్లయినా డబ్బులు ఇవ్వలేదు. ఇంటి నిర్మాణానికి రూ.95 వేలు ఇచ్చారు. ఇంకా రూ.1.05 లక్షల డబ్బులు రావాల్సి ఉంది. గత ప్రభుత్వం రెండుసార్లు సర్వే చేసినా డబ్బులు జమ చేయలేదు. ఇప్పుడు మళ్లీ వివరాలు తీసుకుంటున్నారు. ఈసారైనా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని ఆశిస్తున్నాం.

- కె.గౌరమ్మ, దొంకలపర్త

ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

- 16న అధికారిక ప్రకటన



ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైసిపి అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు. విశాఖ కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన నామినేషన్ల పరిశీలన సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి షేక్ షఫీ ఉల్లా తాను పోటీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు లేఖను ఆర్ఒ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు స్వయంగా అందజేశారు. ఈ విషయాన్ని జెసి మయూర్ అశోక్ మీడియాకు తెలిపారు. స్క్రూటీనీ కార్యక్రమానికి వైసిపి తరపున పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ హాజరయ్యారు. ఈ నెల 16 నామినేషన్ల ఉపసంహరణ గడువు. ఆ రోజు బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించనున్నారు.

జూ.ఎన్టీఆర్ చేతికి గాయం

హైదరాబాద్ : ప్రముఖ కథానాయకుడు జూ.ఎన్టీఆర్ చేతికి స్వల్పగాయమైంది. అయితే ఆయన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడనీ, ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్నాడనే ఊహాగానాలను ఖండించారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ కార్యాలయం ఒక ప్రకటన జారీచేసింది. కొన్నిరోజుల క్రితం జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా ఎడమ చేయి మణికట్టు దగ్గర కాస్త బెణికిందనీ, కానీ దాన్ని భరిస్తూనే 'దేవర' షూటింగ్ పూర్తిచేశారని పేర్కొంది. ప్రమాదం జరిగినట్లు వస్తున్న వదంతులను ఎవరూ నమ్మొద్దని క్లారిటీ ఇచ్చింది. రెండు వారాలు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని చెప్పుకొచ్చింది. 'దేవర' మొదటి పార్ట్ సెప్టెంబర్ 27న విడుదల కానుంది.

టిడిపి నాయకుడు దారుణ హత్య

కర్నూలు జిల్లా పత్తికొండ మండలంలో దుండగుల ఘాతుకం



వాకిట శ్రీనివాసులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- పత్తికొండ (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరు గ్రామ టిడిపి నాయకుడు వాకిట శ్రీనివాసులు (45)ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. బుధవారం వేకువజామున బహిర్భూమికి వెళ్లిన ఆయన కళ్లలో కారం చల్లి మారణాయుధాలతో దాడికి తెగబడ్డారు. దీంతో, సంఘటనా స్థలంలోనే శ్రీనివాసులు ప్రాణాలు విడిచారు. పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, సిఐ జయన్న అక్కడికి చేరుకొని క్లూస్ టీముతో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శ్రీనివాసులును తల వెనుక భాగంలో మరణాయుధాలతో దాడి చేసి హత్య చేశారని డిఎస్‌పి తెలిపారు. కేసును త్వరగా ఛేదిస్తామని చెప్పారు. స్క్వాడ్, క్లూస్ టీము ద్వారా కేసును కొలిక్కి తెస్తామన్నారు. హత్య జరిగిన ప్రాంతానికి కిలోమీటరు దూరంలో బీరు సీసాలు గుర్తించామని తెలిపారు.

ఎమ్మెల్యే శ్యాంబాబు కంటతడి

సంఘటనా స్థలంలో పడి ఉన్న శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు కంట తడి పెట్టారు. హత్యకు కారణాలపై ఆయన, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకర్లతో వారు మాట్లాడుతూ టిడిపిలో శ్రీనివాసులు చురుకుగా పని చేసే వారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేసి గ్రామంలో మంచి మెజార్టీ తీసుకువచ్చారని తెలిపారు. హత్య చేసిన దుండగులు ఎంతటి వారినైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. శ్రీనివాసులు కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిఎస్‌పిని ఎమ్మెల్యే కోరారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండలాల టిడిపి నాయకులు ఉన్నారు.

కక్షతోనే శ్రీనివాసులు హత్య

- మంత్రి నారా లోకేష్ ఆరోపణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల్లో టిడిపి తరపున కీలకంగా పనిచేశాడనే కక్షతో కర్నూలు జిల్లా హోసూరు టిడిపి మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులును వైసిపి మూకలు దారుణంగా హత్య చేశాయని టిడిపి ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాక్షేత్రంలో తిరస్కారానికి గురైనప్పటికీ జగన్ అతని బృందం పాత పంథా మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. శ్రీనివాసులు కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. శవ రాజకీయం వైసిపి నైజమని రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధన రెడ్డి మరో ప్రకటనలో విమర్శించారు. కుట్రలో భాగమే శ్రీనివాసులును హత్య చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు.

సంపాదకీయం

నిర్లక్ష్య ఫలితం

పాలకులు చెప్పే మాటలకు ఆచరణకు ఏమాత్రం పొంతన ఉండదనడానికి తుంగభద్ర డ్యామ్ ప్రస్తుత పరిస్థితే నిలువెత్తు నిదర్శనం. కర్ణాటకతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఈ ప్రాజెక్టు నుండి సాగు, తాగు నీరు అందుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ప్రజానీకం ఈ ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్నారు. ప్రాజెక్టుకు జరగరానిది ఏదన్నా జరిగితే ఈ మూడు రాష్ట్రాలపైనా ప్రభావం పడుతుందన్నది అందరికి తెలిసిన విషయమే! ఇంత కీలకమైన ప్రాజెక్టు నిర్వహణలో ప్రభుత్వాలు, తుంగభద్ర బోర్డు నిర్లక్ష్యం ఫలితం గత శనివారం (10వ తేది) చోటుచేసుకున్న దిగ్భ్రాంతికరమైన పరిణామం! డ్యామ్‌కు ఉన్న 33 గేట్లలో 19వ గేటు అనూహ్యంగా కొట్టుకుపోయింది. దీంతో ప్రాజెక్టు కింద ఖరీఫ్ సీజన్‌లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. తుంగభద్ర డ్యామ్ పూర్తి సామర్థ్యం 105 టిఎంసిలు కాగా, 40 నుండి 45 టిఎంసిల నీటిని దిగువకు వదిలివేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. కృష్ణానది మీద ఉన అన్ని ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి సామర్థ్యానికి చేరుకోవడంతో ఈ నీటిని అనివార్యంగా సముద్రానికి వదలాల్సిందే! దీంతో పాటు, పరివాహ ప్రాంత ప్రజానీకానికి ముంపు ప్రమాదం! అయితే, గేటు కొట్టుకుపోయిన తరువాత ప్రభుత్వాలు అప్రమత్తం కావడం, కొన్ని తక్షణ చర్యలు చేపట్టడం మంచిదే! ఈ సమన్వయం కొనసాగి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరగాలి.

అంతర్రాష్ట్ర ప్రాజెక్టు కావడంతో కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోని నిర్వహణ, నియంత్రణ బాధ్యతలను తుంగభద్ర బోర్డు చూస్తుంది. బోర్డు సమావేశంలో నీటి పంపకాలకు సంబంధించిన కుస్తీ తప్పితే కీలకమైన డ్యామ్ భద్రతకు సంబంధించిన చర్చ నామమాత్రమేనని సమాచారం. ఈ నిర్లక్ష్యమే 1953లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ డ్యామ్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడటానికి కారణం. ప్రమాదం జరిగిన 'శనివారం రోజు రాత్రి 12 నుండి 21వ నెంబర్ వరకు ఉన్న గేట్లను 1.50 అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండగా 19వ నెంబర్ గేటు స్పిల్ వే నుండి జారి, ఒక్కసారిగా కొట్టుకుపోయింది.' అని తుంగభద్ర బోర్డు తెలిపింది. గేటును ఆపరేట్ చేయడానికి వినియోగించే చైన్‌లోని లింకు తెగిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని, డ్యామ్‌ను కాపాడటం కోసం మిగిలిన అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నట్లు బోర్డు వివరించింది. నిజానికి, చైన్‌లోని లింకుల సమస్య ఇప్పటికిప్పుడు వచ్చింది కాదు. మూడు నాలుగు సంవత్సరాల క్రితం కూడా ఇదే సమస్య రావడంతో అప్పటికప్పుడు హడావిడిగా వెల్డింగ్ చేసి చేతులు దులుపుకున్నారు. చైన్ పూర్తిగా పాతబడిపోయిందని, దాని స్థానంలో క్రస్ట్ గేట్లను నిర్వహించడానికి స్టీల్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ముందుకు వచ్చినప్పటికీ, ఇప్పటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ఇప్పుడు గేటు పూర్తిగా కొట్టుకుపోవడంతో కొత్త గేటును హడావిడిగా తయారు చేయిస్తున్నారు. స్టాప్‌లాక్‌ను ఏర్పాటు చేయడం, కొత్త చైన్‌ను బిగించడం వంటి పనులు కూడా చేయాల్సి ఉంది. ప్రాజెక్టులో నీరు ఉండటంతో అనేక సాంకేతిక సమస్యలు ముందుకు వస్తున్నాయి. వీటన్నింటిని అధిగమించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

తుంగభద్ర ప్రాజెక్టు ఒక్కటే కాదు, అన్నమయ్య, గుండ్లకమ్మ, పులిచింతలతో పాటు అనేక ప్రాజెక్టులు కూడా ఈ తరహా దుస్థితినే ఎదుర్కొంటున్నాయి. గేట్లకు, హైడ్రాలిక్‌లకు, రోప్‌లకు గ్రీస్ పూయడానికి కూడా నిధులు ఉండటం లేదని ఇంజినీర్లు చెబుతున్నారు. వరద నిర్వహణలో వైఫల్యం చెందడంతో అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసమై, పలువురి ప్రాణాలను తీసుకుంది. 2020 సెప్టెంబర్‌లో పులిచింతల ప్రాజెక్టులో హైడ్రాలిక్ సిస్టమ్ దెబ్బతిని గేటు కొట్టుకుపోయింది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ 10వ గేట్‌కు చెందిన రోప్ తెగిపోయింది. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మూడవ గేట్ ధ్వంసం అయ్యింది. 2019లో దెబ్బతిన్న శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు ఇప్పటి వరకు అతీగతి లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! రైతు సంక్షేమం అంటూ మాటలు చెప్పే పాలకులు ఈ వాస్తవ స్థితిపై దృష్టి సారించాలి. ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాలి. భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసి, నిర్మించిన ప్రాజెక్టులను కాపాడుకుంటేనే భావి తరాలకు భద్రత చేకూరుతుంది.

మంచి మాట




పోరాటం మాత్రమే పీడిత వర్గాన్ని ఎడ్యుకేట్ చేస్తుంది. పోరాటం మాత్రమే దాని శక్తి ఏమిటో దానికి తెలియచేస్తుంది. పోరాటం మాత్రమే దాని శక్తిని విస్తృతపరుస్తుంది. దాని సామర్థ్యాన్ని పెంచుతుంది. దానికి స్పష్టతనిస్తుంది. ఆత్మస్థైర్యాన్ని ఇస్తుంది.

- వి.ఐ.లెనిన్

(అ)జెండా ఊంఛా రహే హమారా!


సందర్భం



పేదలను వాడుకుని విసిరేసే వస్తువులుగా మోడీ ప్రభుత్వం చూస్తున్నది. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి వరుసగా కోతలు పెడుతున్నది. ఈ బడ్జెట్ లోనూ కేటాయింపులు తగ్గించింది. ఆహార సబ్సిడీని తగ్గించింది. ప్రభుత్వ ఆర్థిక సర్వే ప్రకారమే పెట్టుబడిదారుల లాభాలు ఇరవై శాతానికి పైగా పెరుగుతుంటే, కార్మికులు, కష్టజీవుల ఆదాయాలు పడిపోయాయి. మధ్యతరగతి ఆదాయాలు సైతం ఎదుగుబొదుగు లేకుండా ఉన్నాయి. పెద్ద పెద్ద భూ యజమానుల ఆదాయాలను కలుపుకుని లెక్కగట్టినా రైతు ఆదాయాలు ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. ధరలు మాత్రం 5 శాతం పైనే పెరుగుతున్నాయి. పేదలు ఎక్కువగా వినియోగించే ఆహార పదార్థాల ధరలు పది శాతం పైబడి పెరుగుతున్నాయి. అంటే నిజ ఆదాయాలు ఇంకా తక్కువగా ఉన్నాయన్నమాట.

ఎన్‌డిఏ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఆగస్టు 15న ఎర్రకోట బురుజు నుండి వినబోతున్నాము. ఆయన ప్రసంగం వినడానికి, మూడు రంగుల జెండా ఆవిష్కరణను తిలకించడానికి వేల మందికి ప్రత్యేకంగా ఆహ్వానాలు వెళ్లాయి. అందులో నాలుగు వేల ఆహ్వానాలు ప్రత్యేకంగా రైతులకు, మహిళలకు, యువకులకు, పేదలకు వెళ్లాయని, ఈ తరగతులకు ప్రధానమంత్రి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో ఇది వెల్లడిస్తున్నదని అప్పుడే మీడియాలో కథనాలు మొదలయ్యాయి. విడ్డూరం ఏమంటే, బిజెపి-మోడీ పాలన మూలంగా ఏ తరగతులైతే ఎక్కువగా ఇక్కట్ల పాలవుతున్నాయో ఆ తరగతులనే స్వాతంత్ర్య దినోత్సవ సంరంభానికి ఆహ్వానించడం.

బిజెపి సంకీర్ణ ప్రభుత్వం జూన్ 8న ఏర్పడ్డాక గడచిన రెండు నెలల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా కేంద్రం 2024-25 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు సరిగ్గా రైతులకు, మహిళలకు, యువకులకు, పేదలకు నష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పుడు వీరందరికీ ఎర్రకోటపై నుండి మోడీ గారు ఇచ్చే సందేశం వాతబెట్టి పసరు రాసినట్టుగా ఉంటుంది. రైతుల పరిస్థితి చూస్తే, గత మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించాలని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని 2020లో దేశవ్యాపితంగా వీరోచిత పోరాటాన్ని సాగించారు. నెలల తరబడి ఢిల్లీ రాజధానిని దిగ్బంధనం చేశారు. ఉద్యమానికి తలొగ్గి నల్ల చట్టాలను రద్దు చేసినప్పటికీ, మోసపూరిత ఎత్తుగడలతో కాలయాపన చేసింది తప్ప, మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వడానికి సిద్ధపడలేదు. ఇప్పుడు కూడా మోడీ ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదనేది బడ్జెట్ ప్రసంగాలు విదితం చేస్తున్నాయి. పైపెచ్చు మొన్న బడ్జెట్‌లో ఎరువులకు సబ్సిడీ తగ్గించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్టు పెంచలేదు. ఇంకోవైపు వ్యవసాయంలోకి కార్పొరేట్లు ప్రవేశించడానికి వీలుగా అగ్రి స్టాక్ వంటి కొత్త ప్రతిపాదనలు చేశారు. రైతులు, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి, కౌలు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలకు పరిష్కారాలు చూపకుండా, భూ వ్యాపారాన్ని వేగిరపర్చడానికి రాష్ట్రాలను ఒత్తిడి చేసేందుకు ప్రోత్సాహక పథకాలను సిద్ధం చేశారు. యువత పరిస్థితి మరీ అధ్వాన్నం.



బి.వి. రాఘవులు

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని మోడీ వాగ్దానం చేసినప్పుడు వారు చాలా ఆశపడ్డారు. గత దశాబ్ద కాలంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైంది. నిరుద్యోగం పెరిగింది. ఉపాధిని పెంచే పరిశ్రమలను, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం కాకుండా మేక్ ఇన్ ఇండియా వంటి స్కీములన్నీ విదేశీ కంపెనీలు, ఉపాధి సృష్టించని హైటెక్ పరిశ్రమలు పెట్టుకోవడానికి తోడ్పడుతున్నాయి. తాజా బడ్జెట్‌లో ఉపాధి సృష్టికి ప్రకటించిన స్కీంలు ప్రభుత్వ సొమ్మును 500 పెద్ద కంపెనీల బొక్కసం నింపడానికి వినియోగపడతాయి తప్ప, యువతకు ఉపాధినిచ్చేవి కావు.

పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ఆశ్చర్యం గొలిపే అంశాలు పేర్కొన్నారు. మన పెట్టుబడిదారుల లాభాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయని, కానీ వారు పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడం లేదని, యంత్రాలు, పరికరాలు కొనేదానికన్నా విలాసాలకు ఖర్చు పెడుతున్నారని సర్వే వెల్లడించింది. ఇక ఎక్కడి నుండి మన యువతకు ఉపాధి వస్తుంది. దేశంలోని యువతరం ఆటపాటల్లో వారు ఏం సాధించారనేది మన ప్రగతికి, దేశ ప్రతిష్టకు ఒక కొలమానం. పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో మన దేశం ఒక కాంస్యం, ఐదు వెండి పతకాలు సాధించింది. రావలసిన కొన్ని పతకాలు తృటిలో తప్పిపోయాయి. ఎంతో సాధన చేసి పోటీల్లో పాల్గొన్న యువతీ యువకులను మనం అభినందించాలి. అయితే 140 కోట్ల జనాభా కలిగిన, ప్రపంచంలో సంపన్న దేశాల పక్కన చేరాలని ఉవ్విళ్లూరుతున్న దేశంగా చూసుకున్నపుడు, మనం ఎక్కడున్నామని ప్రశ్నించుకుంటే యువతరాన్ని ఎంత నిర్లక్ష్యం చేస్తున్నామో అర్థమవుతుంది. మన పాఠశాల, కళాశాల స్థాయి విద్యావిధానం ఎంత లోపభూయిష్టంగా ఉందో, మోడీ వచ్చిన తర్వాత నూతన విధానం పేరుతో అది మరింత అధ్వాన్నం ఎలా అయిందో ఆటల్లో వెనుకంజ స్పష్టంగా వెల్లడిస్తుంది. యువతరం పట్ల మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం తెలియజేస్తుంది.

ఇక మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర సామాజిక తరగతి గురించి చెప్పుకోనక్కరలేదు. ఈ తరగతులపై హింస, అత్యాచారాలు, నిత్యకృత్యమయ్యాయి. పితృస్వామిక భావజాలాన్ని, సనాతనవాదాన్ని గొప్పగా బిజెపి నాయకులు, సంఘ్ పరివార్ కీర్తిస్తున్న తరుణంలో బలహీన వర్గాలపై అవమానాలు, అఘాయిత్యాలు పెరగడంలో ఆశ్చర్యం లేదు. ఆర్.ఎస్.ఎస్ అనుకూల పత్రిక పాంచజన్యంలో, అత్యంత దుర్మార్గమైన కుల వ్యవస్థను దేశాన్ని సమైక్యంగా ఉంచే ఒక గొప్ప వ్యవస్థగా కీర్తిస్తూ రాశారంటే బిజెపి అధికారం చేపట్టిన తర్వాత సామాజిక అభివృద్ధి నిరోధకులకు ఎంత ధైర్యం వచ్చిందో చూడవచ్చు. గిరిజనుల పరిస్థితి మరింత దైన్యంగా మారింది. అడవులు, గనులు, కొండలను కార్పొరేట్ల లూటీకి అప్పగించడానికి, వారికి ఇచ్చిన రక్షణలన్నింటిని తొలగిస్తున్నారు. అభ్యంతరం పెట్టినవాళ్ళపై క్రూర నిర్బంధం ప్రయోగిస్తున్నారు. ఉదాహరణకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన వేలాది గిరిజన కుటుంబాలను పునరావాసం కల్పించకుండా రోడ్డున పడేశారు. మైనారిటీలైతే బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితిని సృష్టించారు.

పేదలను వాడుకుని విసిరేసే వస్తువులుగా మోడీ ప్రభుత్వం చూస్తున్నది. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి వరుసగా కోతలు పెడుతున్నది. ఈ బడ్జెట్ లోనూ కేటాయింపులు తగ్గించింది. ఆహార సబ్సిడీని తగ్గించింది. ప్రభుత్వ ఆర్థిక సర్వే ప్రకారమే పెట్టుబడిదారుల లాభాలు ఇరవై శాతానికి పైగా పెరుగుతుంటే, కార్మికులు, కష్టజీవుల ఆదాయాలు పడిపోయాయి. మధ్యతరగతి ఆదాయాలు సైతం ఎదుగుబొదుగు లేకుండా ఉన్నాయి. పెద్ద పెద్ద భూ యజమానుల ఆదాయాలను కలుపుకుని లెక్కగట్టినా రైతు ఆదాయాలు ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. ధరలు మాత్రం 5 శాతం పైనే పెరుగుతున్నాయి. పేదలు ఎక్కువగా వినియోగించే ఆహార పదార్థాల ధరలు పది శాతం పైబడి పెరుగుతున్నాయి. అంటే నిజ ఆదాయాలు ఇంకా తక్కువగా ఉన్నాయన్నమాట. కనీవినీ ఎరుగని లాభాలు గడిస్తున్న కార్పొరేట్ల నుండి అదనపు పన్నులు వసూలు చేసి పేదల ఆదాయాలను పెంచే కార్యక్రమాలు చేపట్టకుండా, ఈ బడ్జెట్‌లో వారికి మరిన్ని రాయితీలు, తాయిలాలు మోడీ ప్రభుత్వం ఇస్తున్నది. ఇది పేదలపై మోడీ చూపిస్తున్న ప్రేమ లోని కుటిలత్వం.

పైన ప్రస్తావించినవన్నీ ఒక ఎత్తయితే, మోడీ ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను విధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలు మరో ఎత్తు. మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత తీసుకుంటున్న చర్యలను చూసినా నిరంకుశ పాలనపై వేగంగా నడుస్తున్నట్లు గమనించవచ్చు. పౌర, నేర చట్టాలలో ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగే అనేక మార్పులు చేశారు. మీడియా నోరు నొక్కేందుకు కొత్త బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ప్రతిపాదిస్తున్నారు. ఒక దేశం-ఒకే ఎన్నిక కోసం రాజ్యాంగంలో తీవ్ర మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నారు. మైనారిటీలకు నష్టం కలిగించే రీతిలో వక్ఫ్ బోర్డు చట్టానికి పలు సవరణలు తెస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో పౌరహక్కులను హరించే అనేక రాక్షస చట్టాలను తెస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారు.

ఇటువంటి దుష్పరిపాలనను కప్పిపుచ్చుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రధానమంత్రి మోడీ ఉపయోగపెట్టుకుంటారు. వాగాడంబరంతో నిజాలను కప్పేస్తాడు. మభ్యపెట్టే వాగ్దానాలను చేస్తారు. మనకు తెలుసు మోడీ చెప్పేది ఒకటి, చేసేదొకటి అని.


అందుకే మనం కూడా ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, సామాజిక న్యాయాన్ని, ప్రజల జీవన ప్రమాణాలను రక్షించుకునేందుకు ఈ సందర్భంగా కృతనిశ్చయులం కావాలి.

/ వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు /

77 ఏళ్ల తర్వాత మనమెక్కడున్నాం?

ప్రత్యేకం

పదకొండు సంవత్సరాల వయసున్న ఒక రైతు బిడ్డ తన పుట్టినరోజు ఫంక్షన్ కోసం తండ్రిని వంద రూపాయలు ఇమ్మని డిమాండు చేశాడు. తండ్రి అనునయంగా "బిడ్డా మన దగ్గర డబ్బుల్లేవు. అప్పులే ఉన్నాయి. నేను ఇవ్వలేను. ఈసారికి సర్దుకుపో. వచ్చే ఏడాది పంట బాగా పండుద్ది. వంద కాకుంటే రెండు వందలైనా ఇస్తాను" అని చెప్పాడు. "నాకేమీ ఊరికే ఇవ్వొద్దు. ఇప్పుడు వందిస్తే రేపు నీకు ఐదు వందలిస్తా" అని బిడ్డ ఊరించాడు. అతను ఈ తరం వాడు. జడ్ జనరేషన్. "ఎలా అంటే ఇవ్వు చేసి చూపిస్తా"నంటూ తండ్రిపై ఒత్తిడి పెంచి అప్పు చేయించి వంద తెచ్చుకున్నాడు. వాటితో చాకొలెట్లు కొన్నాడు. ఇరుగుపొరుగు ఇళ్లకు పోయి చాకొలెట్లు ఇచ్చి దీవెనలడిగాడు. వారంతా హ్యాపీ బర్త్‌డే అంటూ చేతిలో పది పరకా యాభై వందా...ఇలా ఎవరికి తోచినంత వారిచ్చారు. అంతా కలిపితే ఆరు వందలైంది. తండ్రి ఇచ్చిన వంద తిరిగిచ్చి తను మిగుల్చుకున్న ఐదు వందల్ని చూపాడు. ఆశ్చర్యపోవడం తండ్రి వంతైంది. నేను ఆరుగాలం కష్టపడి పండించినా ఎంత మిగులుతుందో తెలియదు. వీడేమో ఏకంగా పూటలో ఐదు వందలు సంపాదించాడు. నా సేద్యం దండగ అనుకున్నాడు. బహుశా ఈ కథ చాలా మందికి తెలిసే ఉంటుంది. కాని సారం అర్థం చేసుకుంటే వ్యవసాయం, పరిశ్రమల వంటి ఉత్పత్తి రంగాల్లో కన్నా ఉత్పత్తేతర సర్వీసు రంగంలో డబ్బు ఎలా సంపాదించవచ్చో ఇది చెపుతుంది. ఒక్క పైసా అదనంగా సృష్టించకుండా నలుగురి చేతిలో ఉన్న డబ్బులే ఒకరి దగ్గరకొస్తే అదే గొప్ప ఆదాయంగా కనిపిస్తుంది. 77 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత నేడు మన ఆర్థిక వ్యవస్థ తీరిది.



వి. శ్రీనివాసరావు

గాలి బుడగల అభివృద్ధి

వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి కన్నా సర్వీసు రంగంలో సాధించిన పురోగతితోనే పాలకులు జబ్బలు చరచుకుంటున్నారు. షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, ఫైనాన్సు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో వచ్చి వాలిపోతున్న ఊహాజనిత (స్పెక్యులేటివ్) పెట్టుబడి వల్ల గాలి బుడగలను సృష్టిస్తున్నాం. షేర్ మార్కెట్ పెరిగితే అభివృద్ధి జరిగినట్లు. లేకుంటే లేదు అన్నట్లుగా ఉంది నేటి మన ఆర్థిక పరిస్థితి.

సంక్షోభంలో ఉత్పత్తి రంగం


స్వాతంత్ర్యానంతరం దేశం చాలా మారిన మాట వాస్తవం. ప్రజలూ మారారు. 1980ల వరకు పబ్లిక్ సెక్టార్ విస్తరించింది. తీవ్ర సంక్షోభానంతరం ఆర్థిక సంస్కరణలతో 1993-2018 మధ్య అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి విస్తరించింది. ప్రత్యేకించి 1999-2008 మధ్య అభివృద్ధి వేగవంతమైంది. ఐటీ, ఫైనాన్సు, నిర్మాణ రంగాల్లో పురోగతే దీనికి కారణం. ఆ మేరకు ఉద్యోగ అవకాశాలూ కొంత పెరిగాయి. కానీ స్థిరమైన ఉద్యోగాల్లేవు. 2018 నుండి క్రమంగా గిగ్, ప్లాట్‌ఫాం ఉపాధికే పరిమితమైంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే చాలా వెనుకబడిపోయాం. ఒక రంగమని కాదు. అన్ని రంగాల్లోనూ ఇలాగే ఉన్నాం. పెరిగిన సంపద కొద్ది మంది శతకోటీశ్వరుల చేతిలో కేంద్రీకృతమైంది. స్వాంతంత్ర్యం వచ్చి వందేళ్లు కానున్న సందర్భంగా 'విజన్ 2047' పేరుతో ఇప్పటి నుండే టాం టాం వేస్తున్నారు. ఐ.యం.ఎఫ్ చెప్పే లెక్కల ప్రకారమే మన ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా సాగుతోంది. పెట్టుకున్న లక్ష్యం 8 శాతం అని గొప్పగా ప్రకటించుకున్నప్పటికీ అది 6 శాతం కూడా దాటలేదు. కోవిడ్‌కి ముందున్న స్థితికి కూడా మనం ఇంకా చేరువ కాలేదు. కోవిడ్ తర్వాత పట్టణాల్లో ఉపాధి పడిపోతుండటంతో తిరిగి గ్రామాలకు వచ్చి వ్యవసాయ పనుల్లో దిగుతున్నారు. ఫలితంగా గ్రామీణ వేతనాలు తగ్గిపోయాయి. పదేళ్ల క్రితం తర్వాత వచ్చే ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అంటూ మన ఆర్థిక మంత్రి ప్రకటించిన లక్ష్యానికి ఇంకా ఆమడ దూరంలోనే ఉన్నాం. మనకన్నా వెనుక విముక్తి పొందిన చైనా మనల్ని దాటి యాభయ్యేళ్లు ముందుకు పోయింది. ప్రజల జీవన ప్రమాణాలు మన ప్రజల కన్నా రెట్టింపు పెరిగాయి. దాన్ని చేరుకోలేక వారిపై వ్యతిరేకత రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పనిలో పడింది మోడీ ప్రభుత్వం.

పెరిగిన అసమానతలు

ప్రపంచ దేశాల నుండి మనం ఏం నేర్చుకుంటున్నాం? సంస్కరణలు అమలైన ఈ ముప్పయి ఐదేళ్లలో జాతీయ సంపద విలువ పెరిగింది. కానీ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అదనంగా కలుస్తున్న (జివిఎ) విలువ పడిపోతున్నది. అంతకు మించి అసమానతలూ పెరిగాయి. పేదరికం గురించి మాట్లాడే పాలకులు అసమానతల గురించి నోరెత్తరు. అదానీలు, అంబానీలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన ఆస్తులన్నీ ప్రజల రక్తమాంసాలు పిండినవేనన్న నగ్నసత్యాన్ని దాచి పెడుతున్నారు. తాజాగా హిండెన్‌బర్గ్ వెల్లడించిన సత్యాలు అదానీ భాగోతాన్ని మరోసారి లోకానికి బట్టబయలు చేశాయి. అదానీ కొమ్ముకాస్తున్న సెబి ఉన్నతాధికారుల అవినీతిని ఎండగట్టాయి. హిండెన్‌బర్గ్ విదేశీ కంపెనీ కాబట్టి దాన్ని కుట్రగా కొట్టి పారేస్తున్నారు. దేశభక్తి ముసుగులో వాస్తవాలకు ముసుగేసి దేశ ప్రజలను ఏమార్చడానికి నానా తంటాలు పడుతున్నారు.

క్రీడల్లోనూ అవమానం

ఒక దేశ అభివృద్ధిని కొలవడానికి ఆ దేశ సాంస్కృతిక రంగం మొఖం చూస్తే అర్థమవుతుంది. ఇటీవల ఒలింపిక్స్‌లో మన స్థానం ఎక్కడ? 71లో ఉన్నాం. భారతీయులు సిగ్గుతో తల దించుకునే సత్యం ఇది. మోడీ ప్రభుత్వమే ఈ దుర్గతికి బాధ్యత వహించాలి. గత ఒలింపిక్స్ కన్నా ఒక మెడల్ తగ్గింది. స్వర్ణం అసలే లేదు. గతంలో 48వ స్థానంలో ఉన్నాం. ఒక్క మెడల్ తగ్గడం వల్ల ఇంత తేడా రాలేదు. మనకన్నా చిన్న దేశాలు మనల్ని దాటి పోతున్నాయి. మోడీ క్షుద్ర రాజకీయ వలలో క్రీడాకారులు చిక్కుకున్నారు. రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు పతకం చేజారిన సంఘటనలో ప్రతి భారతీయుని హృదయం భగ్గుమన్నది. అన్ని వేళ్లూ మోడీ వైపే ఎత్తిచూపాయి. ఆటల్లోనే కాదు కళలు, భాష, సాహిత్యం, వినోదం అన్నింటిలోనూ వెనకబడ్డాం. ప్రతి రంగం వ్యాపారమయమై పోయింది. డబ్బుకు తప్ప ప్రతిభకు స్థానం లేదు. క్రీడాలయాలు, అకాడమీలు అధికార పార్టీల నాయకులకు పదవులు కట్టబెట్టే కేంద్రాలుగా మారాయి.



ఐ.యం.ఎఫ్ చెప్పే లెక్కల ప్రకారమే మన ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా సాగుతోంది. పెట్టుకున్న లక్ష్యం 8 శాతం అని గొప్పగా ప్రకటించుకున్నప్పటికీ అది 6 శాతం కూడా దాటలేదు. కోవిడ్‌కి ముందున్న స్థితికి కూడా మనం ఇంకా చేరువ కాలేదు. కోవిడ్ తర్వాత పట్టణాల్లో ఉపాధి పడిపోతుండటంతో తిరిగి గ్రామాలకు వచ్చి వ్యవసాయ పనుల్లో దిగుతున్నారు. ఫలితంగా గ్రామీణ వేతనాలు తగ్గిపోయాయి. పదేళ్ల క్రితం తర్వాత వచ్చే ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అంటూ మన ఆర్థిక మంత్రి ప్రకటించిన లక్ష్యానికి ఇంకా ఆమడ దూరంలోనే ఉన్నాం.

ఇంగ్లీషు వస్తేనే మేధావిగా గుర్తిస్తున్నారు. ఆంగ్లంతో సంబంధం లేని అనేక దేశాలు అభివృద్ధి చెందిన వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. తెలుగు మాట్లాడడాన్ని పాలకులే అవమానకరంగా భావించేట్లు చేస్తున్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో ఆంగ్లమే లేదు. కొరియా, జపాన్ తదితర ఆసియా దేశాలతో పాటు చైనా, రష్యా, బ్రెజిల్...ఇలా ఏ దేశంలోనూ ఆంగ్లం వస్తేనే ఉద్యోగం అన్న పరిస్థితి లేదు. ఆర్థికంగా అభివృద్ధి అయిన దేశాల భాషలే అందరూ నేర్చుకోవాల్సిన స్థితి వస్తుంది. మనకు ఇంగ్లీషు నేర్పిన బ్రిటన్, మనపై కొత్త యాస రుద్దిన అమెరికా సంక్షోభంలో ఉన్నాయి. ఇంగ్లీషు వచ్చిన వారి యువత నిరుద్యోగంతో అశాంతిలో బతుకుతోంది. మన దేశం అభివృద్ధి కాలేదనడానికి దేశీయ భాషలు అభివృద్ధి కాకపోవడం ఒక నిదర్శనం. 2024 ఎన్నికల్లో మోడీకి ఘోర పరాభవం ఎదురవడానికి కారణం నిరుద్యోగం పెరగడం. ఇంగ్లీషు మీడియంతో విప్లవాన్ని సాధించానని గొప్పలకు పోయిన జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి దారి పట్టారు. అయినా విధానాలు మారలేదు. ప్రభుత్వాలు మారినా అవే విధానాలు కొనసాగుతున్నాయి.

మనం విద్యా, వైద్య రంగాల్లో ఎక్కడున్నాం?

విద్యను కాషాయీకరణ, కార్పోరేటీకరణ చేయడంపై మోడీకున్న శ్రద్ధ అందరికీ నాణ్యమైన విద్యను అందించడంపై లేదు. మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 2023 కన్నా 2024లో 4 లక్షల 24 వేల మంది విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. 5 వేల స్కూళ్లలో 10 మంది లోపు మాత్రమే పిల్లలున్నారు. 12,252 స్కూళ్లలో 20 మంది లోపు మాత్రమే ఉన్నారు. ప్రాథమిక తరగతిలో 100 మంది చేరితే హైస్కూలుకు వచ్చే లోపు 56 మంది మాత్రమే మిగులుతున్నారు. విద్యార్థులు తక్కువగా ఉన్నా ఆ మేరకు సరిపడా టీచర్లు కూడా లేరంటే ఆశ్చర్యం కాదు. 22,776 ఖాళీలున్నాయి. కానీ ప్రభుత్వం మెగా డిఎస్‌సి పేరుతో 16 వేల పోస్టులను నింపడానికే నోటిఫికేషన్ ఇచ్చింది. ఇవి ఎవరో సృష్టించిన లెక్కలు కాదు. తాజాగా కొత్త ప్రభుత్వం సమర్పించిన పత్రం లోనివి. గత ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో అంగన్‌వాడీ, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలను, జూనియర్ కాలేజీలను కలిపేసి గందరగోళం సృష్టించింది. టీచర్లకు చదువు చెప్పడం కన్నా యాప్‌లను ఫిల్ చేయడం, ఫోటోలు పెట్టడం వంటి పనులు పెట్టింది. టీచర్లను వేధించింది. ఈ ప్రభుత్వం కూడా అదే పాత విధానాన్ని కొనసాగిస్తున్నది. ప్రపంచబ్యాంకు దగ్గర 'సాల్ట్' పేరిట అప్పు తెచ్చింది. 'నాడు నేడు' పేరుతో బిల్డింగులకు రంగులద్దింది. అది కూడా రెండో దశకొచ్చేసరికి అడ్రసు గల్లంతైంది.

వైద్యం కోసం అప్పులు, తిప్పలు

వైద్య రంగం దీనికి భిన్నంగా లేదు. జిడిపి లో మన దేశం 1.2 శాతం ఆరోగ్య రంగానికి ఖర్చు చేస్తుండగా చైనా 7 శాతం చేస్తున్నది. ప్రతి వేయి మందికి అమెరికాలో 32 మంది, చైనాలో 23 మంది డాక్టర్లు ఉండగా మన దేశంలో ఏడుగురు మాత్రమే ఉన్నారు. వైద్య విద్య వ్యాపారంగా మారింది. మెడికల్ కాలేజీలలో కనీస సౌకర్యాలు కూడా లేవు. కోల్‌కోతాలో కొద్దిరోజుల క్రితం 31 సంవత్సరాల లేడీ డాక్టర్ రాత్రి పూట డ్యూటీలో విశ్రాంతి తీసుకోడానికి జాగా లేక సెమినార్ హాల్లో నిద్రించగా మానభంగానికి గురై హత్యగావించబడింది. అక్కడ పని చేసే ఒక రాక్షసుడు ఆమెపై హత్యాచారానికి పాల్పడ్డాడంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. దీనిపై దేశవ్యాపితంగా జూనియర్ డాక్టర్లు ఆందోళనకు దిగారు.

మన రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత, బాలికల్లో శారీరక బలహీనతలు అధికంగా ఉన్నాయి. గిరిజన ఏజెన్సీలో ఇప్పటికీ డోలీ కట్టుకొని తీసుకెళ్తున్నారు. ముఖ్యమంత్రి సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య రంగంలో పిపిపి (పబ్లిక్, ప్రైవేటు పార్టిసిపేషన్) విధానంలో భూమి ప్రభుత్వానిది, వ్యాపారం ప్రైవేటుది. ప్రజల ఆస్తుల్ని కార్పోరేట్లకు కారుచౌకగా కట్టబెట్టి వారి మెడకే ఉచ్చు బిగించే సరికొత్త ఎత్తుగడ ఇది. ఈ ఆసుపత్రులలో ఉచిత వైద్యం ఉంటుందా? ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుతుందా? వీటికి సమాధానం లేదు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సగం సీట్లు ఎన్ఆర్ఐ, సెల్ఫ్ ఫైనాన్సు సీట్ల పేరుతో అమ్మేస్తారు. ఇక పేదవారికి, మేధస్సుకు స్థానం ఎక్కడ? వైద్యో నారాయణో హరి అన్నారు పెద్దలు. వైద్యో వాణిజ్య హరి అంటోంది కార్పోరేట్ సెక్టార్. నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు ఒక హక్కుగా అందకుండా ఏ సమాజం అయినా అభివృద్ధి అయిందని చెప్పగలమా? సమర్థులని డబ్బా వాయించుకునే పాలకులు ప్రభుత్వ రంగ విద్య, వైద్యాన్ని ఎందుకు నాణ్యంగా అభివృద్ధి పరచలేకపోతున్నారు? ఇది సమర్థతకు సంబంధించిన సమస్య కాదు. రాజకీయ విధానాలకు సంబంధించిన సమస్య. 77 వసంతాల స్వాతంత్ర్యం దేశం ముందు విసురుతున్న సవాళ్లు ఇవి. వీటికి పరిష్కారం ఏమిటి? సోషలిజం లేదా సమ సమాజం అనే ఆదర్శ భావనను కాసేపు పక్కన పెట్టినా, పెట్టుబడిదారీ దేశాలు ఎలా మనకన్నా అభివృద్ధి చెందాయో అదైనా మన పాలకులు నేర్చుకుంటారా?

ప్రత్యామ్నాయం ఏమిటి?

జపాన్, కొరియా వంటి తూర్పు ఆసియా దేశాలు చిన్న ఉత్పత్తి రంగానికి, వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి ఉపాధిని, ప్రజల కొనుగోలు శక్తినీ పెంచాయి. దీర్ఘకాలం పాటు సంక్షోభాలను తట్టుకొని నిలదొక్కుకోవడానికి ఈ విధానం వారికి తోడ్పడింది. దీనికి భిన్నంగా బ్రెజిల్ వంటి అనేక లాటిన్ అమెరికా దేశాలు షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ప్రాధాన్యతనిచ్చి పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి. అసమానతలు పెరిగి అశాంతికి నిలయాలుగా మారాయి. అక్కడే నేడు అనేక దేశాల్లో ప్రజలు తిరుగుబాటు చేసి వామపక్ష ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిని ఎదుర్కొని నేడు పురోగమిస్తున్నాయి. మోడీ పాలనలో ప్రమాదంలో పడిన దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొని పురోగమించాలంటే వామపక్ష ప్రత్యామ్నాయమే మార్గం. విద్య, వైద్య రంగాల్లో మానవాభివృద్ధి సూచికల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది. ఇలాంటి పాలనలోనే అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందుతుంది, ఉపాధి కల కాదు. వాస్తవికం అవుతుంది.

/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి రాష్ట్ర కార్యదర్శి /

బదిలీల పేరిట ఫేక్ జిఓ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైందన్న వార్తల నేపథ్యంలో బుధవారం జారీ అయిన నకిలీ జిఓ కలకలం రేపింది. ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జయంత్‌రెడ్డి పేరుతో ఈ నకిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసలైన ఉత్తర్వుల మాదిరే ఉండటంతో విస్తృతంగా ప్రచారం అయ్యాయి. ఉద్యోగులకు సంబంధించిన అనేక సామాజిక మాధ్యమాల్లో సైతం ఈ నకిలీ జిఓ ప్రత్యక్షమైంది. ఉద్యోగులు ఒకరికొకరు షేర్ చేసుకోవడంతో పాటు, బదిలీ దరఖాస్తులు చేసుకోవడానికి సైతం సిద్ధమైనారు. బుధవారం ఉదయం నుండి జిఓ చలామణిలో ఉన్నప్పటికీ ఆర్థికశాఖ

ఉద్యోగులు కూడా ఏమాత్రం అనుమానం వ్యక్తం చేయకపోవడం గమనార్హం. చివరకు ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లడంతో వారు నకిలీదని తేల్చారు. ప్రజాశక్తితో మాట్లాడిన ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ ఈ విషయాన్ని ధృవీకరించారు.

20 కిలోల గంజాయి పట్టివేత

- వివరాల వెల్లడిపై గోప్యత

ప్రజాశక్తి-రామభద్రపురం (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా రామభద్రపురం మండల పరిధిలోని కొట్టక్కి వద్ద జాతీయ రహదారిపై సుమారు 20 కిలోల గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి మోటారు బైకు మీద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని, గంజాయిని స్వాధీనం చేసుకున్నాట్లు సమాచారం. విజయనగరం వైపు తీసుకువెళ్తుండగా పోలీసులు సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ గంజాయిని పట్టుకున్నారు. అయితే ఈ గంజాయిని ఎక్కడ నుంచి తెస్తున్నది, ఎవరికి విక్రయించడానికి అన్నదానిపై వివరాలు ఇవ్వడానికి పోలీసులు నిరాకరించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేశాకే పూర్తి సమాచారం ఇవ్వనున్నట్లు రామభద్రపురం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు.

ఓలా ఎలక్ట్రిక్‌కు రూ.346 కోట్ల నష్టాలు

బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 346 కోట్ల నష్టాలు చవి చూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.288 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో కంపెనీ రెవెన్యూ 32.26 శాతం పెరిగి రూ.1,644 కోట్లుగా చోటు చేసుకుంది.

'స్మార్ట్' అదానీకే!

- మీటర్ల బిగింపులో గత సర్కారు బాటలోనే టిడిపి కూటమి ప్రభుత్వం
- ఎపిఇపిడిసిఎల్ పరిధిలో రూ.900 కోట్ల కాంట్రాక్టు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రభుత్వం ఏదైనా సరే అదానీ పట్టు కొనసాగుతోంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్లతో ఎపిఇపిడిసిఎల్ పరిధిలోగల 11 జిల్లాల పరిధిలో సుమారు 10 లక్షల విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను బిగించాలన్న ఒప్పందాన్ని టిడిపి కూటమి ప్రభుత్వమూ కొనసాగించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ఇపిడిసిఎల్‌లో భాగమైన శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. విశాఖపట్నం కేంద్రంగా గల ఎపిఇపిడిసిఎల్ పరిధిలో విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ పనులు చకచకా సాగేందుకు ఐటి సెంటర్ వింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ డేటాతో ముందుకు సాగుతున్నారు. ఈ నెల 9న విశాఖ నగరంలోని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో తొలి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో సుమారు 80 లక్షలు కనెక్షన్‌లుండగా వీటిలో ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి స్మార్ట్ మీటర్లు అమర్చనున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి ఇప్పటికే అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల స్మార్ట్ మీటర్లు బిగించినట్టు ఓ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లు సుమారు 10 లక్షల వరకూ ఉన్నాయి. 2023 ఆగస్టులో అదానీ ఎనర్జీ కంపెనీతో జరిగిన ఈ ఒప్పందం ప్రకారం 2025 ఆగస్టులోగా 10 లక్షల కనెక్షన్లకూ స్మార్ట్ మీటర్లు బిగించాల్సి ఉండగా పనులు ఇప్పటికే నత్తనడకన సాగుతున్నాయని మరో ఇంజనీరు వెల్లడించారు. నెమ్మదిగా డొమెస్టిక్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అలవాటు చేస్తారన్న అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయి.



స్మార్ట్ మీటర్ బిగిస్తున్న విద్యుత్తు సిబ్బంది

యుజిసి పనుల పురోగతి అంతంతే..

విశాఖలో భూగర్భ విద్యుత్ కేబుల్ (అండర్ గ్రౌండ్ కేబుల్) వర్క్స్ పనుల కాంట్రాక్టును 2022లో గత ప్రభుత్వం సుమారు రూ.1130 కోట్లతో అమలు చేయాలని ప్రణాళిక వేసింది. కేంద్ర ప్రభుత్వం రివేంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డిఎస్ఎస్) కింద విశాఖపట్నంలో ఈ భూగర్భ పనులను తగరపువలస నుంచి ఆగనంపూడి వరకూ చేపట్టాలని ప్లాన్ చేసినా ఇంతవరకూ విశాఖ బీచ్‌రోడ్డు, పెదవాల్తేరులో మినహా అనుకున్నంతగా ఎక్కడా ఈ పనులు ముందుకు సాగలేదు. తెలంగాణకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఈ కాంట్రాక్టును దక్కించుకోగా గడచిన కొద్ది నెలలుగా కాంట్రాక్టరు పత్తాలేకుండా పోయారని ఎపిఇపిడిసిఎల్ అధికారులు వాపోతున్నారు. వర్షాకాలం, ఇతర తుపాన్ల వంటి విపత్తుల కాలంలో విద్యుత్తు వ్యవస్థకు నష్టాలు, సరఫరాలో ఇంటరప్షన్స్ వస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది రాకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్స్‌కు శ్రీకారం చుట్టినా జోన్ - 1 పరిధిలోని బీచ్‌రోడ్డుకే ఈ పనులు పరిమితం అయ్యాయి. మిగతా నగరం అంతా అవుతాయా ? లేదా ? అన్న మీమాంస కొనసాగుతోంది.



శృంగవరపుకోటలో ర్యాలీ చేపడుతున్న సహారా బాధితులు, పోరాట కమిటీ నాయకులు

కదంతొక్కిన సహారా బాధితులు

- భారీ ర్యాలీ, మానవహారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, బొబ్బిలి


రావాల్సిన డబ్బుల కోసం సహారా ఇండియా బాధితులు, ఏజెంట్లు బుధవారం కదం తొక్కారు. విజయనగరం జిల్లాలోని రాజాం, శృంగవరపుకోట, బొబ్బిలి పట్టణాల్లో సహారా ఇండియా బాధిత పోరాట కమిటీ (సిఐటియు) ఆధ్వర్యాన భారీ ర్యాలీ, మానవహారాలు చేపట్టారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ గౌరవ సలహాదారు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ 13 కోట్ల మంది ఖాతాదారులకు 13 ఏళ్లుగా డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తూ డబ్బులు కాజేయాలని సహారా ఇండియా చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లాలో రెండు లక్షల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. ప్రజలను మోసగిస్తోన్న సహారా యాజమాన్యానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తోందని ధ్వజమెత్తారు. మరోవైపు పార్లమెంట్ సాక్షిగా డబ్బులున్నాయని, ఖాతాదారులే ముందుకు రావడంలేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు పచ్చి అబద్ధమని మండిపడ్డారు. 50 కోట్ల మంది దేశ ప్రజలతో ముడిపడి ఉన్న సహారా ఇండియా డబ్బులు ఖాతాదారులకు చెల్లించకుంటే కేంద్రంలో ఉన్న ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ భాగస్వాములుగా ఉన్న సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెంటనే కేంద్రంతో మాట్లాడి, సహారా బాధితులకు డబ్బులు ఇప్పించేలా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ బి లక్ష్మీదాస్, నాయకులు శంకరరావు, ఎస్ గోపాలం, మద్దిల రమణ, ఖాన్, ప్రకాశ్, శిమ్మ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరించండి

మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శెట్టిపల్లి భూ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు డిమాండ్ చేశారు. శెట్టిపల్లి భూ సమస్యపై బుధవారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శెట్టిపల్లి ఇంటి స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ ఎ.రాధాకష్ణ అధ్యక్షతన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పి.మధు హాజరయ్యారు. బాధితులు స్పందిస్తూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేసి 2019 ఫిబ్రవరి 15న జిఓ ఇచ్చిందన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2019 సెప్టెంబర్ 28న లబ్ధిదారుల జాబితాను పేపర్ ప్రకటన చేశారని, 2023, నవంబర్ 2న ఎన్నికల చివర్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారని తెలిపారు. బాధితులకు స్థలాలు ఇవ్వడమే మిగిలి ఉందన్నారు. ఇప్పుడు టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిందని, జనసేన ఎమ్మెల్యేలను తొమ్మిదిసార్లు కలిశామని, తమ గోడు వినిపించుకోవడం లేదని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా పి మధు మాట్లాడుతూ గతంలో తాను శెట్టిపల్లి భూములను పరిశీలించానని, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేంత వరకూ అండగా ఉంటామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ గతంలో 2019లో జిఓ రావడానికి, లబ్ధిదారుల జాబితా పేపర్ ప్రకటన రావడానికి కృషి చేశామని, అనేక మార్లు కమిటీ నాయకులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లే కృషి చేశామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ టిడిపి హయాంలో మంత్రులు లోకేష్‌తో, అమరనాథ్‌రెడ్డితో అనేకదఫాలు చర్చలు జరిపి జిఓ రావడానికి కృషి చేశామన్నారు. వైసిపి హయాంలో కలెక్టర్ వెంకట రామిరెడ్డిని, డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డిని కలిసి ప్రొసీడింగ్ రావడానికి ప్రయత్నించామన్నారు. స్థలాలను కేటాయించేంత వరకూ అండగా ఉంటామన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న పి మధు

మంచి పనులను ప్రజలు మర్చిపోరు

- ప్రలోభాలకు లొంగలేదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి టిడిపి దూరం
- వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో ప్రజలకు సంక్షేమాన్ని అందించామని, మన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి పనులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో విశాఖ ఉమ్మడి జిల్లాకు చెందిన యలమంచిలి, భీమిలి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు చేసిన వాగ్దానాలను అమలు చేయలేక రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నట్లు చిత్రీకరిస్తున్నారని, తాము ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు 2019లో కూడా అదే ఆర్థిక పరిస్థితి వుండేదని అన్నారు. శ్వేతపత్రాలతో నిందలు మోపే ప్రయత్నం చేయలేదన్నారు. వైసిపి కేడర్‌లో వున్న విశ్వాసం, బలం చూసే విశాఖపట్నం ఎమ్మెల్సీ పోటీ నుండి చంద్రబాబు వెనక్కు తగ్గారని అన్నారు. టిడిపి నాయకుల ప్రలోభాలకు, పోలీసుల బెదిరింపులకు తలొగ్గకుండా గట్టిగా నిలబడ్డారు కాబట్టే చంద్రబాబు పోటీ పెట్టలేకపోయారన్నారు. రెడ్‌బుక్ పేరుతో అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సిఎస్ నీరబ్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కల్పించేందుకు ఊరూ వాడా ఘర్‌ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహించుటలో జిల్లా కలెక్టర్లు కీలక భూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జాతీయ జెండాతో ఉన్న సెల్ఫీ ఫొటోలను, వీడియోలను, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా https//hargartiranga.comలో అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం ఘర్‌ఘర్ తిరంగా కాన్వాస్‌పై సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సంతకం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి వినయ్‌చంద్, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఎవరెవరు ఎక్కడెక్కడంటే...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 15న ఉదయం 8 గంటలకు అసెంబ్లీ భవనం వద్ద శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, శాసనసభ భవనం వద్ద స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు, సచివాలయం మొదటి బ్లాక్ వద్ద వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, హైకోర్టు వద్ద చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేస్తారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు కమిటీ

- ఛైర్మన్‌గా విద్యాశాఖ మంత్రి
- సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు


ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు అందించే అవార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం జిఓ 343 విడుదల చేశారు. విద్యాశాఖ మంత్రి ఛైర్మన్‌గా ఉండే ఈ కమిటీకి వైస్ ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, కన్వీనరుగా పాఠశాల విద్య డైరెక్టరు ఉంటారని పేర్కొన్నారు. సభ్యులుగా ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరుతోపాటు మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఉంటారన్నారు.

రాజకీయాలకు అతీతంగా కమిటీ : మంత్రి లోకేష్

ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసేందుకు రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉన్నతాధికారులు, విద్యారంగ నిపుణులతో ఎంపిక కమిటీని ఏర్పాటు చేశామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, శాసనమండలి మాజీ సభ్యులు రాము సూర్యారావును ఎంపిక కమిటీ సభ్యులుగా నియమించామని తెలిపారు.

జగన్ జమానాలో భ్రష్టుపట్టిన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేసే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



ఆత్మహత్య చేసుకున్న మహేష్ రెడ్డి , ప్రశాంతి దంపతులు

కుమారుడు చేసిన అప్పులకు రైతు దంపతులు ఆత్మహత్య

ప్రజాశక్తి - వెలుగోడు

కుమారుడు చేసిన అప్పులకు రైతు దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన నంద్యాల జిల్లా వెలుగోడు మండలం అబ్దుల్లాపురంలో బుధవారం చోటు చేసుకుంది. వెలుగోడు ఎస్ఐ భూపాలుడు తెలిపిన వివరాల ప్రకారం... అబ్దుల్లాపురానికి చెందిన ఉదారు మహేష్‌రెడ్డి (40), భార్య ప్రశాంతి (39) దంపతులు పొలంలో వరి, మిరప, మొక్కజొన్న సాగు చేసేవారు. వారి కుమారుడు నిఖిల్‌కుమార్ రెడ్డి హైదరాబాద్‌లో ఉంటూ ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవాడు. ఎప్పుడో ఒకసారి వస్తాయని తల్లిదండ్రులు కూడా నిఖిల్‌ను ప్రోత్సహించడంతో బంధువుల, తెలిసిన వారందరి వద్ద రూ. రెండు కోట్లకుపైగా అప్పులు చేశారు. రుణదాతలకు సమాధానం చెప్పలేక ఇల్లు, భూమి అమ్మి కొంత అప్పు చెల్లించారు. ఇల్లు లేకపోవడంతో మహేష్ రెడ్డి, తన భార్య ప్రశాంతితో కలిసి వెలుగోడులోని వరుసకు మామా అయినా చంద్ర వెంకటేశ్వర్ రెడ్డి ఇంట్లో గత కొన్నాళ్లుగా ఉంటున్నారు. ఈ క్రమంలో మిగతా అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాక మహేష్ రెడ్డి దంపతులు మనస్తాపం చెందారు. సోమవారం తన మామ ఇంటి నుంచి అబ్దుల్లాపురం వచ్చారు. మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత కూల్‌డ్రింక్‌లో విషం కలుపుకుని తాగి పొలంలో ఆత్మహత్య చేసుకున్నారు. వారి మృతదేహాలను పోలీసులు ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఆత్మకూరు డిఎస్‌పి రామాంజనాయక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అన్న క్యాంటీన్లు అక్రమాలకు కేంద్రాలు

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదలకు అందాల్సిన పథకాలను పక్కన పెట్టడంతోపాటు చంద్రబాబు చేసిన సూపర్ సిక్స్ వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా అన్న క్యాంటీన్ల పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో అన్న క్యాంటీన్ల నిర్మాణంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో వైసిపి జెండాలోని రంగులకు దగ్గరగా రంగులు వున్నాయని సుప్రీంకోర్టు వరకు వెళ్లి నానా యాగి చేసిన చంద్రబాబు.. ఏకంగా అన్న క్యాంటీన్‌లకు పచ్చ రంగు ఎలా వేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, కేవలం పబ్లిసిటీ కోసమే అన్న క్యాంటీన్లు పెడుతున్నారని విమర్శించారు. గతంలో అన్న క్యాంటీన్‌లతో రూ.31 కోట్లను కాజేశారని ఆరోపించారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి బొత్స సత్యనారాయణ గెలుపు ఖాయమనే చంద్రబాబు పోటీ పెట్టలేక పోయారన్నారు. విశాఖ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో చంద్రబాబు వ్యవహరించిన అనైతికతను ప్రజలు చూశారన్నారు.

హజ్ యాత్ర దరఖాస్తుల స్వీకరణ

- సెప్టెంబరు 9 వరకు గడువు
- మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫరూఖ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హజ్‌యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదును ఈ నెల 13 నుంచి ప్రారంభించిందని మైనార్టీ, సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫరూఖ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హజ్ దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయని వెల్లడించారు.

దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబరు 9 చివరి తేదీ అని అన్నారు. ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీ డబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్టు వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15.01.2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. శిశువుల ప్రయాణం ఉచితం కాదని, పూర్తి విమాన ఛార్జీలో 10 శాతం వసూలు చేయబడుతుందని తెలిపారు. రెండేళ్ల కంటే ఎక్కువ వయసున్న దరఖాస్తుదారులకు వయోజన యాత్రికునిగా ఛార్జీ విధించబడుతుందన్నారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు. హజ్ 2025 కవర్ సైజులో కనీసం ఒకరు, గరిష్టంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండొచ్చన్నారు. హజ్-2025కు ఎంపికైన యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యాత్రికుల బస వ్యవధి 40, 45 రోజుల వరకు ఉండొచ్చన్నారు. హజ్ కమిటీకి దరఖాస్తుదారులు www.hajcommittee.gov.in/ www.apstatehajcommittee.com లో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. అదనపు సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1800-4257873, 0866-2471786ను సంప్రదించవచ్చన్నారు.

మరింతగా పడిపోయిన ఎగుమతులు

- దిగుమతులు పైపైకి
- పెరిగిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది. ప్రస్తుత ఏడాది జులైలో దేశీయ సరుకుల ఎగుమతులు 1.4 శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 7.5 శాతం పెరిగి 57.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు తగ్గి.. దిగుమతులు పెరగడంతో భారత వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇంతక్రితం జూన్ మాసంలో ఈ లోటు 20.98 బిలియన్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే జులై మాసంలో భారత ఎగుమతులు, దిగుమతులు వరుసగా 34.39 బిలియన్లు, 53.49 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. 2024 జులైలో భారత వాణిజ్య లోటు 21.35 బిలియన్లుగా ఉండొచ్చని ఆర్థిక నిపుణులు వేసిన అంచనాల కంటే ఎక్కువగా చోటు చేసుకోవడం గమనార్హం.



"ప్రపంచవ్యాప్తంగా పలు సవాళ్లు నెలకొన్నప్పటికీ భారత ఎగుమతులు కొనసాగుతున్నాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మంచి పెరుగుదల ప్రతిబింబిస్తుంది. ముడి చమురు ధరల వల్ల ఎగుమతుల్లో నెలవారీ హెచ్చు తగ్గులు ఎక్కువగా ప్రభావితమవుతాయి." అని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు. గడిచిన జులైలో సేవల రంగం ఎక్స్‌పోర్ట్స్ 28.43 బిలియన్లుగా, దిగుమతులు 14.55 బిలియన్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం జూన్‌లో ఈ ఎగుమతులు 28.82 బిలియన్లుగా, దిగుమతులు 15.02 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అంతర్జాతీయంగా అనేక సవాళ్లు నెలకొన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 800 బిలియన్ డాలర్ల ఎగమతులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు.

అదరగొట్టిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్

- రూ.1,437 కోట్ల నికర లాభాలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఎరోక్రాఫ్ట్ తయారీ సంస్థ హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 77 శాతం వృద్ధితో రూ.1,437 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.814 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.3,915 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 11 శాతం పెరిగి రూ.4,348 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 18 శాతం ఎగిసి రూ.5,083 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4,325 కోట్ల ఆదాయం ప్రకటించింది.





ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న మహిళలు

తాగునీరు అందించాలని ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

తమ ప్రాంతానికి తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని లంకపేటకు చెందిన మహిళలు బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు మాట్లాడుతూ తాగునీటి సమస్య గత మూడు రోజుల నుంచి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సమస్యను సకాలంలో పరిష్కరించకపోవడం వల్లే తాము రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.

మార్కెట్లోని సంపులోంచి నీరు ఎక్కడం లేదని, తామేమీ చేయలేమని అధికారులు చెప్పడం సరికాదన్నారు. వైఎస్ఆర్ కాలనీలోనూ ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం ఆంజనేయులు, త్రిమూర్తులు, కుమారి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఎల్‌జి ప్రత్యేక ఆఫర్లు

న్యూఢిల్లీ: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ ఎల్‌జి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. ఫ్రీడమ్ ఆఫర్లలో భాగంగా వినియోగదారులు 26 శాతం వరకు క్యాష్ బ్యాక్ లేదా గరిష్టంగా రూ.40,000 వరకు డిస్కౌంట్ పొందవచ్చని తెలిపింది. అర్హులైన కస్టమర్లు రూ.15 డౌన్ పేమెంట్‌తో తమ ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని పేర్కొంది.

సెప్టెంబర్ 11న ఎంజి విండ్సర్ విడుదల

గూర్‌గావ్ : జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా కొత్తగా తన మూడో విద్యుత్ కారును ఆవిష్కరించనుంది. సెప్టెంబర్ 11న విండ్సర్ ఇవిని విడుదల చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. ఈ వాహనాన్ని 50.6 కిలోవాట్ల ఎల్ఎఫ్‌పి బ్యాటరీ ప్యాక్‌తో తీసుకొస్తోంది. సింగింగ్ చార్జింగ్‌తో 460 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. కేవలం 30 నిమిషాల్లోనే 30-100 శాతం చార్జింగ్ అవుతుందని వెల్లడించాయి.

కాఫీ డేకు కోర్టులో ఉపశమనం

చెన్నయ్ : కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్‌కు చెన్నయ్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఉపశమనం కల్పించింది. దివాలా ప్రక్రియకు సంబంధించి ఎన్‌సిఎల్‌టి ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై బుధవారం స్టే విధించింది. రూ.228.45 కోట్ల ఎగవేత ఆరోపణలపై దివాలా ప్రక్రియ చేపట్టాలంటూ ఐడిబిఐ ట్రస్టీషిప్ సర్వీసెస్ దాఖలు చేసిన విజ్ఞప్తిని ఆగస్టు 8న ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్ ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఇఓ మాళవిక హెగ్డే దాఖలు చేసిన పిటిషన్‌పై చెన్నయ్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వుల ఇచ్చింది. తదుపరి విచారణ జరిగే వరకు ఈ స్టే అమల్లో ఉంటుందని తెలిపింది.



ఒలంపిక్స్‌లో పాల్గొన్న భారత్ బృందంతో రాష్ట్రపతి

ఒలింపిక్ క్రీడాకారులకు రాష్ట్రపతి ఆతిథ్యం

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఆతిథ్యమిచ్చారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులను కలిసి ఆమె.. వారితో ముచ్చటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో పతక విజేతలు మను భాకర్, పిఆర్ శ్రీజేశ్‌లతో రాష్ట్రపతి ప్రత్యేకంగా మాట్లాడారు. వీరు పతకాల వేటలో తమ ప్రయాణాన్ని రాష్ట్రపతికి వివరించారు. అలాగే ఆతిథ్యం ఇచ్చినందుకు రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. టోక్యో ఒలింపిక్స్‌లో భాగమని.. ఈసారి సైతం ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గినందుకు ప్రత్యేకమైందని పిఆర్ శ్రీజేశ్ రాష్ట్రపతితో తెలిపారు. ఈసారి కాంస్య పతకం కాకుండా.. మరో పతకం సాధించాలనుకున్నామని.. దురదృష్టవశాత్తు జర్మనీపై సెమీఫైనల్‌లో ఓడిపోయామని.. తాము చేయగలిగినంత వరకు చేశామని.. ఏదో ఒక పతకంతో దేశానికి తిరిగి రావాలని కోరుకున్నామని చెప్పాడు. పారిస్ ఒలింపిక్స్‌కు సన్నద్ధం అయ్యేందుకు అన్ని వసతులు సమకూర్చిన భారత ప్రభుత్వం, భారత ఒలింపిక్స్ సంఘం(ఐఓఎ) సమకూర్చిందని. దీనివల్లే పతకాలు సాధించగలిగామని శ్రీజేశ్ తెలిపాడు. అలాగే సరభ్‌జ్యోతి సింగ్, స్వప్నిల్ కుశాలే(షూటింగ్), అమన్ షెహ్రావత్(రెజ్లింగ్)తో ప్రత్యేకంగా ముచ్చటించారు. స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా భారత్‌కు చేరని కారణంగా ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు.

అసమ్మతి, విద్వేషాన్ని పారద్రోలాలి!

- విచ్ఛిన్నకర ధోరణులను తిరస్కరించాలి
- సమాజంలో అందరినీ కలుపుకుని పోవాలి
- 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు



న్యూఢిల్లీ : సమాజంలో పాతుకుపోయిన పలు సామాజిక వ్యవస్థల్లోని విచ్ఛిన్నకర ధోరణులను తిరస్కరించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపిచ్చారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె బుధవారం రాత్రి దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అందరినీ కలుపుకుని పోయేందుకు నిర్ణయాత్మక చర్యలను బలోపేతం చేయాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం స్థిరమైన పురోగతిని ఆమె ప్రముఖంగా పేర్కొంటూ, సామాజిక ప్రజాస్వామ్యం దిశగా ముందుకెళ్ళడాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. వైవిధ్యత, బహుళత్వం విషయంలో దేశం వృద్ధి చెందుతూ సమగ్ర దేశంగా ముందుకు సాగుతోందన్నారు. సామాజిక న్యాయం అనేది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత కలిగిన అంశమని, ఎస్‌సి, ఎస్‌టిలు, ఇతర వెనుకబాటుకు గురైన వర్గాల అభ్యున్నతికి మోడీ సర్కార్ అనూహ్య రీతిలో చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 'సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా లేకపోతే రాజకీయ ప్రజాస్వామ్యానికి తావు లేదు.' అన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్యాఖ్యలను ఆమె ఉటంకించారు. రాజకీయ ప్రజాస్వామ్యం నిలకడగా పురోగతి సాధించడమంటే సామాజిక ప్రజాస్వామ్యం స్థిరీకరణ దిశగా సాధించిన పురోగతికి సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు. మన సామాజిక జీవితంలోని ప్రతి కోణంలోనూ అందరినీ కలుపుకుని పోయే స్ఫూర్తి అంతర్లీనంగా వుందన్నారు. మనకు గల వైవిధ్యత, బహుళతలతో ఒక సమగ్ర దేశంగా కలిసికట్టుగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. అందరినీ కలుపుకుని పోయే ఒక సాధనంగా దృఢమైన కార్యాచరణ వుండాలన్నారు. ఇంతటి వైవిధ్యత నెలకొన్న విస్తారమైన మన భారతదేశంలో వివిధ సామాజిక వర్గాలపై అసమ్మతి, విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులను మనం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని పిలుపిచ్చారు.

సమాజంలో వెనుకబాటుకు గురైన వర్గాల అభ్యున్నతికోసం ఉద్దేశించిన పలు ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా ముముర్మ ఉదహరించారు. ప్రత్యేకంగా గిరిజన గ్రూపుల సామాజిక,ఆర్థిక పరిస్థితుల మెరుగుదలపై దృష్టి పెడుతూ తీసుకువచ్చిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం-జెఎఎన్ఎంఎఎన్) సహా పలు పథకాల గురించి పేర్కొన్నారు. పాకీ పనిని నిర్మూలించడానికి ఉద్దేశించిన నమస్తే పథకాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. లింగ బేధం లేకుండా న్యాయం అందరికీ అందాలని, జరగాలని ఆమె ఆకాంక్షించారు. భారతీయ సమాజంలో మహిళలు సమానంగా చూడబడుతున్నా సాంప్రదాయ పక్షపాతాలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ కృషి వల్ల గత దశాబ్ద కాలంలో మహిళల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపులు మూడు రెట్లు పెరిగాయన్నారు. మహిళా కార్మికుల ప్రాతినిధ్యంపెరిగిందని, ఆడపిల్లల జననాల సంఖ్యకూడా మెరుగైందన్నారు. మహిళల సాధికారత దిశగా గణనీయమైన చర్యగా నారీ శక్తి వందన అభియాన్ (మహిళా రిజర్వేషన్ యాక్ట్)ను ఆమె పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని కూడా ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కోటి మందికిక పైగా యువతకు నైపుణ్యాల అభివృద్ధికి, పని నేర్చుకోవడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని చెప్పారు.

ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావిస్తూ, ఇంత పెద్ద స్థాయిలో దాదాపు 97కోట్ల మంది ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడమంటే సుస్థిరమైన, ఆదర్శప్రాయమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. రైతులను అన్నదాతలుగా కీర్తిస్తూ, భారతదేశ వ్యవసాయ రంగం స్వావలంబనలో వారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులతో సహా మౌలిక సౌకర్యాలన్నీ గణనీయంగా మెరుగుపడ్డాయని, మౌలిక సదుపాయాల రంగంలో పురోగతి సాధించామని చెప్పారు. వ్యూహాత్మకమైన ప్రణాళికలు, సమర్ధవంతమైన పనితీరు వల్లనే సాధ్యమైందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచామన్నారు.

గోళ్ల ఝాన్సీ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో :

గోళ్ల రాధాకృష్ణ మూర్తి సతీమణి ఝాన్సీ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, కమ్యూనిస్టు నాయకుని భార్యగానే కాకుండా, మంచి ఉపాధ్యాయినిగా, ప్రగతిశీలవాదిగా ఆమె నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కేజ్రీవాల్‌కు మళ్లీ నిరాశ

- మధ్యంతర బెయిల్ ఇవ్వలేమన్న సుప్రీం కోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మద్యం కుంభకోణానికి సంబంధించిన సిబిఐ నమోదు చేసిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కి మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. అయితే సిబిఐ అరెస్టుపై కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించింది. కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై సిబిఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై సిబిఐ ప్రతిస్పందనను తెలపాలని కోరింది. తదుపరి 23కి వాయిదా వేసింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తూ ఇటువంటి ప్రత్యేక అరెస్టును బీమా అరెస్టు అని విమర్శించారు. ఏప్రిల్ 2023లో కేజ్రీవాల్‌ను సిబిఐ విచారించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) ఆయనను ఈ ఏడాది మార్చిలో అరెస్ట్ చేసింది. ఇడి కేసులో బెయిల్ ఆదేశాలు కూడా పొందారు. మరికొన్ని గంటల్లో విడుదలకానున్న సమయంలో సిబిఐ అరెస్ట్ చేసింది.

చదువు యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకం

- ఎపికి 26, తెలంగాణకు 29 పోలీస్ మెడల్స్
- దేశవ్యాప్తంగా 1,037

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్స్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఒకే రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజీ) ప్రకటించగా అది, తెలంగాణకు చెందిన చదువు యాదయ్యకు దక్కింది. అలాగే దేశవ్యాప్తంగా 1,037 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలను అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. 213 మందికి గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం), ఒకరికి రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజి), 94 మందికి విశిష్ట సేవ రాష్ట్రపతి మెడల్ (పిఎస్ఎం) మెడల్స్, 729 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) ప్రకటించింది. ఇక గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు మెడల్స్, తెలంగాణకు ఏడు మెడల్స్ దక్కాయి. పిఎంఎస్ఎంలో ఏపికి రెండు, తెలంగాణకు మూడు మెడల్స్ దక్కాయి. ఎంఎస్ఎంలో ఏపికి 20, తెలంగాణకు 18 మెడల్స్ వచ్చాయి. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ ఏటా రెండు సార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ మెడల్స్ (26)

గ్యాలంట్రీ (శౌర్య) మెడల్ (జిఎం) షేక్ సర్దార్ ఘని (ఇన్స్పెక్టర్), సవ్వన అరుణ్ కుమార్ (ఎస్ఐ), మైలపల్లి వెంకట రామ పరదేశి నాయుడు (రిజర్వ్ ఎస్ఐ), రాజనా గౌరీ శంకర్ (హెడ్ కానిస్టేబుల్)కు దక్కాయి.

విశిష్ట సేవ కోసం రాష్ట్రపతి మోడల్ (పిఎస్ఎం) రవి ప్రకాష్ మీసాల (ఐజి), దండుగంగ రాజు దాసరి (ఇన్‌స్పెక్టర్) దక్కాయి.

మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) విష్ణు నార్నిడి (ఎఎస్‌పి), లక్ష్మి ఎన్ఎస్‌జె (డిఐజి), గోపాల కృష్ణ సోమసాని (డిఎస్‌పి), మురళీ కృష్ణ తక్కెళ్లపాటి (డిఎస్‌పి), రామచంద్ర మూర్తి కొండుమహంతి (ఎఎస్‌పి), ఉదయ భాస్కర్ దేశబత్తిన (గ్రూప్ కమాండర్), శ్రీనివాసులు పెదరిసి (డిఎస్‌పి), కృష్ణ మూర్తి రాజు కానుమూరి (ఇన్‌స్పెక్టర్), లక్ష్మీ నరసింహారావు సిరికి (ఎఎస్ఐ), రమేష్ బాబు కాట్రగడ్డ (కానిస్టేబుల్), శ్రీనివాసరావు గడ్డం (ఎఎస్ఐ), వీర వెంకట సత్య సాంబశివ రావు తోటకూర (ఎఎస్ఐ), వెంకట సుబ్బారాయుడు జింకా (ఎఎస్ఐ), రామ చంద్ర శేఖర రావు మండ (హెడ్ కానిస్టేబుల్), జయచంద్రారెడ్డి వద్దిరెడ్డి (హెడ్ కానిస్టేబుల్), డి. భక్తవాచల రాజు (ఎఎస్ఐ), చిన్న సైదా షేక్ (ఎఎస్ఐ), కె. గోవింద రాజులు (ఎఎస్ఐ), షరీఫ్ మహబూబ్ (ఎస్ఐ), ఫైర్ సర్వీస్ విభాగంలో చిన్నం మార్టిన్ లూథర్ కింగ్, (అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్)లకు అవార్డులు దక్కాయి.

తెలంగాణ మెడల్స్ (29)

రాష్ట్రపతి శౌర్య పతకం(పిఎంజి) తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు లభించింది. గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం) సునీల్ దత్ (ఎస్‌పి), మోరా కుమార్ (డిప్యూటీ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ ఇన్స్పెక్టర్), శనిగరపు సంతోష్ (అసిస్టెంట్ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ సబ్-ఇన్‌స్పెక్టర్), అమిలి సురేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), వెల్మూల వంశీ (జూనియర్ కమాండో /పోలీస్ కానిస్టేబుల్), కంపాటి ఉపేందర్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), పాయం రమేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్)లకు దక్కాయి.

విశిష్ట సేవ కోసం రాష్ట్రపతి మెడల్స్ (పిఎస్ఎం) సంజయ్ కుమార్ జైన్ (ఎడిజి), కటకం మురళీధర్ (డిసిపి), ఫైర్ సర్వీస్ విభాగంలో వెంకటేశ్వర్లు కందిమల్ల (డ్రైవర్ ఆపరేటర్)లకు దక్కాయి.

మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) అవినాష్ మొహంతి (పోలీస్ కమీషనర్), సయ్యద్ జమీల్ బాషా (కమాండెంట్), పి కృష్ణ మూర్తి (ఎఎస్‌పి), కొమరబత్తిని రాము (ఎస్ఐ), అబ్దుల్ రఫీక్ (ఎస్ఐ), ఇక్రమ్ అబ్ ఖాన్ (ఎస్ఐ), శ్రీనివాస మిశ్రా (ఎస్ఐ), కుంచాల బాలకాశయ్య (ఎస్ఐ), లక్ష్మయ్య (ఎఎస్ఐ), గుంటి వెంకటేశ్వర్లు (ఎఎస్ఐ), నూతలపాటి జ్ఞాన సుందరి (ఇన్‌స్పెక్టర్), ఫైర్ సర్వీస్ విభాగంలో మాధవరావు తెలుగు (లీడింగ్ ఫైర్‌మెన్), వాహెదుద్దూన్ మహ్మద్ (లీడింగ్ ఫైర్‌మెన్), హోంగార్డ్ విభాగంలో లక్ష్మి బందోళ్ల (ఉమెన్ హోం గార్డ్), మల్లేష్ మేడిపల్లి (హోం గార్డ్), కవిత ఇంటూరి (ఉమెన్ హోం గార్డ్), గాలయ్యా నమల (హోం గార్డ్), సుమలత ఎనుముల (ఉమెన్ హోం గార్డ్) దక్కాయి.

కాశ్మీర్ ఎన్నికల్లో సిక్కుల స్వతంత్ర పోటీ

శ్రీనగర్ : రాబోయే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు కాశ్మీరీ సిక్కులు ప్రకటించారు. 370వ అధికరణను రద్దు చేయడానికి ముందు జమ్మూ కాశ్మీర్‌లోని స్కూళ్లు, కాలేజీల్లో పంజాబీని బోధించేవారు, కానీ అధికరణను రద్దు చేసిన తర్వాత సిలబస్ నుండి పంజాబీని తొలగించారని, తమ డిమాండ్ల గురించి పదే పదే ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయించుకున్నట్లు సిక్కులు వెల్లడించారు. ఈ మేరకు ఆల్ పార్టీస్ సిక్ కోఆర్డిరేషన్ కమిటీ (ఎపిఎస్‌సిసి) నిర్ణయం తీసుకుంది. ఎపిఎస్‌సిసి చైర్మన్ జగ్‌మోహన్ సింగ్ రైనా మీడియాతో మాట్లాడుతూ, ఏ రాజకీయ పార్టీతోనూ తాము కలవకూడదని నిర్ణయించుకున్నా మని చెప్పారు. జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా సిక్కులు వున్న పలు చోట్ల ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట నున్నట్లు చెప్పారు. కాశ్మీర్‌పై దృష్టి పెడుతున్నామని, జమ్మూలో కూడా అభ్యర్థులను నిలబెట్టడంపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. మెజారిటీ కమ్యూనిటీ, పహారీలు, గుజ్జార్లు, ఇతరుల నుండి మద్దతు కోరనున్నట్లు చెప్పారు. ట్రాల్, పుల్వామా, బారాముల్లా, పహల్‌గావ్, శ్రీనగర్‌ల్లో సిక్కులు అధిక సంఖ్యలోనే వున్నారని రైనా తెలిపారు. 35మంది సిక్కులు మరణించిన చత్తీసంగ్‌పొరా కేసులో సిబిఐతో సహా పలు సంస్థల దర్యాప్తు, విచారణలు జరిగినా ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ఆయన తెలిపారు. మైనారిటీ హోదా కల్పించడంపై అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నామని, కానీ 370 అధికరణ వల్ల సాధ్యం కాదని చెప్పారని, ఇప్పుడు దాన్ని రద్దు చేసినా తమ డిమాండ్లేవీ నెరవేరలేదని రైనా చెప్పారు. వలసయేతర మైనారిటీలకు 700 ఉద్యోగాలిస్తామని ప్రధాని హామీ ఇచ్చారని, కానీ వలసయేతరుల్లో 80శాతం మంది సిక్కులేనని, అందుకే ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదని రైనా విమర్శించారు.

ఐరాసలో భారత రాయబారిగా పర్వతనేని హరీష్

న్యూఢిల్లీ: ఐఎఫ్ఎస్ అధికారి పర్వతనేని హరీశ్ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో భారత రాయబారి/ శాశ్వత ప్రతినిధిగా నియమితులయ్యారు. ఐరాసలో భారత రాయబారి వంటి కీలకమైన బాధ్యతలు ఒక తెలుగోడికి దక్కడం విశేషం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది. 1990 కేడర్ ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన హరీశ్.. ప్రస్తుతం జర్మనీలో భారత రాయబారిగా పనిచేస్తున్నారు. ఐరాసలో భారత రాయబారిగా పని చేసిన రుచిరా కాంభోజ్ జూన్‌లో పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. 2021 నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారిగా నియమితులైన హరీశ్ అప్పట్నుంచి ఆ పదవిలోనే కొనసాగుతున్నారు. అంతకముందు వివిధ బాధ్యతలను ఆయన నిర్వహించారు. హరీశ్ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. ఆ తర్వాత ఆయన ఐఐఎం కలకత్తాలో చదివారు. ఆయనకు భార్య నందిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నుంచి తప్పుకున్న సంజయ్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ నుంచి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పివి సంజయ్ కుమార్ తప్పుకున్నారు. సిబిఐ కేసుల్లో తీర్పు తరువాతే ఈడి కేసుల్లో తీర్పు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును ఈడి సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను బుధవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు జస్టిస్ సంజయ్ కుమార్ తెలిపారు. దీంతో వచ్చే నెల మొదట్లో మరో ధర్మాసనం ఎదుట ఈ పిటిషన్‌ను జాబితా చేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ ఆర్మీ కెప్టెన్ మృతి

- నలుగురు ఉగ్రవాదుల హతం

జమ్మూ : గత కొంత కాలంగా ఎన్‌కౌంటర్లతో అట్టుడుకుతున్న జమ్మూ కాశ్మీర్‌లో తాజాగా మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. దోడా జిల్లాలోని అసార్ అడవుల్లో ఉగ్రవాదులతో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ కెప్టెన్ ఒకరు మరణించారు. మరో పౌరుడు గాయపడ్డాడు. అదే సమయంలో నలుగురు ఉగ్రవాదులను భద్రతాదళాలు హతమార్చాయి. రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూ కాశ్మీర్ పోలీసుల బృందం సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి రైఫిల్‌ను, కొంత మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం తీవ్రవాదులతో మొదలైన కాల్పులు బుధవారం ఉదయం వరకు కొనసాగాయి. ఆ ప్రాంతంలో ఇప్పటికీ గాలింపు చర్యలు కొనసాగుతునే వున్నాయి. మరణించిన వ్యక్తిని 48 రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన కెప్టెన్ దీపక్‌సింగ్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన సింగ్‌ను తొలుత మిలటరీ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆయన మరణించారు. శివగఢ్-అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం రావడంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. అస్సార్‌లోని నదికి సమీపంలో తీవ్రవాదులు మాటు వేశారని, పొరుగున గల ఉధంపూర్ జిల్లాలోని పాట్నీటాప్‌కు సమీపంలో గల అడవుల నుండి వారు దొడా జిల్లాలోకి చొరబడ్డారని అధికారులు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆరుగంటల సమయంలో తీవ్రవాదులతో భద్రతా బలగాలు కమ్యూనికేషన్ ఏర్పాటు చేసుకున్నారని, వారిని లొంగిపోవాల్సిందిగా కోరారని, ఆ తర్వాత ఆరగంటకే ఎన్‌కౌంటర్ ప్రారంభమందని చెప్పారు. బుధవారం ఉదయం వరకు కాల్పులు కొనసాగుతునే వున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల వేళ జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా బలగాలు హై అలర్ట్‌ను ప్రకటించాయి.

చంద్రబాబు, ఇతర పాలక నేతలపై

కేసుల్ని సిబిఐకి ఇవ్వాలి

- హైకోర్టులో పిల్ దాఖలు
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

ప్రజాశక్తి-అమరావతి

సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వ్యాపార వేత్తలు లింగమనేని రమేష్, వేమూరు హరికృష్ణ ఇతర కంపెనీలపై ఉన్న కేసుల్ని సిబిఐ, ఇడికి అప్పగించాలంటూ దాఖలైన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. విచారణను సెప్టెంబరు 11కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, మద్యం స్కాం, ఎపి ఫైబర్ నెట్ స్కాం, అసైన్డ్ భూముల స్కాం, ఇసుక మాఫియా, ఇన్నర్ రింగ్ ఆలైన్మెంట్లో అక్రమాలు వంటి కేసులు వారిపై ఉన్నాయని, వాళ్లే అధికారంలో ఉన్నందున ఈ వ్యవహారంపై సిబిఐ, ఇడి దర్యాప్తునకు ఆదేశించాలంటూ సీనియర్ జర్నలిస్టు, స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కొట్టి బాలగంగాధర తిలక్ పిల్ వేశారు.

వల్లభనేని వంశీకి తాత్కాలిక ఊరట

గన్నవరం టిడిపి ఆఫీసుపై దాడి కేసులో ఈ నెల 20 వరకు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 20కు వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో టిడిపి ఆఫీసుపై దాడి జరిగిందంటూ గతేడాది ఫిబ్రవరి 22న నమోదైన కేసులో 71వ నిందితుడిగా ఉన్న వంశీ ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. ఏడాదిన్నర కాలం తర్వాత నిందితుడిగా చేర్చడం అన్యాయమని పిటిషనరు వాదించారు.

మరో బెంచ్‌కు పిన్నెల్లి పిటిషన్లు


రెంటచింతల, కారంపూడి పోలీసులు నమోదు చేసిన కేసుల్లో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌ను మరో బెంచ్‌కు నివేదించాలని జస్టిస్ విఆర్ కృపాసాగర్ హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. పోలింగ్ రోజున పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం, అడ్డువచ్చిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి, కారంపూడిలో సిఐ నారాయణస్వామిపై దాడి వంటి హత్యాయత్నం కేసులో జైల్లో ఉన్న పిన్నెల్లి బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్లను తగిన బెంచ్ ముందు ఉంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు.

పెద్దిరెడ్డి ఎన్నికపై కేసులో నోటీసులు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నిక చెల్లదంటూ దాఖలైన ఎలక్షన్ పిటిషన్‌లో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులిచ్చింది. పెద్దిరెడ్డి, టిడిపి అభ్యర్థి చల్లా బాబుతోపాటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి తదితరులకు నోటీసులిచ్చింది. విచారణను వచ్చేనెల 9కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ ఊటుకూరు శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. పెద్దిరెడ్డి ఎన్నికల అఫిడవిట్లో భార్య పేరిట ఉన్న 142 ఆస్తుల వివరాలను పేర్కొనలేదంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ పిటిషన్ వేశారు.

టిడిపి ఆఫీసుపై దాడి కేసు విచారణ వాయిదా

టిడిపి ప్రధాన కార్యాలయంలపై దాడి చేశారంటూ వైసిపి నేతలపై పోలీసులు నమోదు చేసిన కేసు విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది. బుధవారం పోలీసుల వాదనలు ముగిశాయి. పిటిషనర్ల రిప్లయ్ ఆర్గిమెంట్స్ 21న వింటామని జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి ప్రధాన కార్యాలయంపై దాడికి సంబంధించి నమోదైన కేసుల్లో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వైసిపి ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, మాజీ ఎంపి నందిగం సురేష్, విజయవాడ నేత దేవినేని అవినాష్ ఇతరులు వేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు రూ.25 లక్షల చెక్కును అందజేస్తున్న పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు

వయనాడ్ బాధితులకు రూ.25 లక్షల విరాళం

- కేరళ సిఎంకు చెక్కు అందజేత

ప్రజాశక్తి - అవనిగడ్డ (కృష్ణా జిల్లా)

కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం కృష్ణా జిల్లా దివిసీమకు చెందిన డాక్టర్ బొండాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షల విరాళాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు అందజేశారు. హైదరాబాదులో పారిశ్రామికవేత్తగా పలు కంపెనీలను నిర్వహిస్తున్న రాఘవేంద్రరావు వయనాడ్ విపత్తుకు చలించి స్వయంగా కేరళ వెళ్లి సిఎంకు చెక్కు అందజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి లోకేష్‌కు మధ్యాహ్న భోజన కార్మికులు వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు వేతనాలు పెంచి ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని కోరారు. రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గుర్తింపు కార్డులిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దని, ఇచ్చిన చోట్ల రద్దు చేసి కార్మికులకు అప్పగించాలని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ కృష్ణా జిల్లా యూనియన్ కార్యదర్శి, జి సమ్మక్క, కార్మికులు డి ప్రసన్న ఉన్నారు.

శానిటేషన్ ఆయాలకు వేతనాలు చెల్లించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ (ఆయా)లకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కోరింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి కలిసి వినతిపత్రం అందించారు. వేతనాలు పెంచి 5వ తేదీలోపు ఇవ్వాలని, గుర్తింపు కార్డులివ్వాలని, శానిటేషన్ పరికరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు.

పతకాలు చేజారినా.. హీరోలే..

- పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటినా వీరికి నిరాశే..





2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకానికి చేరువై మెట్టు దూరంలో నిలిచి భంగపాటుకు గురైనా.. కోట్లాది భారతీయుల హృదయాల్లో వీరు హీరోలుగా నిలిచారు. వీరిలో వినేశ్ ఫోగాట్ ఒక ఎత్తయితే.. మీరాభాయి ఛాను(వెయిట్ లిఫ్టర్), ధీరజ్ బొమ్మ దేవర(ఆర్చరీ), లక్ష్యసేన్(బ్యాడ్మింటన్), స్కీట్, సింగిల్ స్కల్‌లో భల్‌రాజ్ ఉన్నారు.

వినేశ్ ఫోగాట్..

వినేశ్‌కు పతకం ఖాయమైనా.. కుట్రచేసి ఆమెకు దక్కాల్సిన పతకాన్ని కావాలనే దూరం చేసినట్లు రూమర్లు వినిపిస్తున్నాయి. పురుష రెజ్లర్ అమర్ సెహ్రావత్ రాత్రికి రాత్రి 4.9 కిలోలు బరువు తగ్గితే.. వినేశ్ బరువును 2.5కిలోలు తగ్గించకపోవడానికి కారణ మేమిటనేది భారత ఒలింపిక్ సంఘం(ఐఓఏ) అధికారులకే ఎరుక. ఒలింపిక్స్‌లో వినేశ్‌కు పతకం దక్కితే గతంలో రెజ్లింగ్‌లో మహిళల ఎదుర్కొంటున్న లైంగిక వేధింపుల అంశం తెరపైకి వస్తుందన్న భయంతో కావాలనే ఇలా చేశారని చాలామంది వాదన. ఈ క్రమంలో తాజాగా 'కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్' వినేశ్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోకుండా సింపిల్‌గా కొట్టేయడం వెనుక కూడా కుట్ర దాగివుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు,

వీరికి పతకాలు దక్కితే...

గత ఒలింపిక్స్‌లో మహిళల వెయిట్‌లిఫ్టింగ్ 50కిలోల కేటగిరీలో రజత పతకం సాధించిన మీరాభాయి ఛాను.. పారిస్ ఒలింపిక్స్‌లో కేవలం ఒక కిలో బరువును ఎత్తలేక కాంస్య పతకాన్ని చేజార్చుకుంది. ఆ ఒలింపిక్స్‌లో స్నాచ్‌లో 87కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 115కిలోల బరువుతో సహ మొత్తం 202 కిలోల బరువును ఎత్తిన ఛాను.. పారిస్‌లో ఆ స్థాయి బరువును ఎత్తడంలో విఫలమైంది. 2024లో ఛాను.. మొత్తం 199కిలోల బరువును మాత్రమే ఎత్తగల్గింది. దీంతో ఖాంబో(థాయ్‌లాండ్) 200కిలోల బరువును ఎత్తడంతో ఆమెకు కాంస్య పతకం ఖాయమైంది.

ఆర్చరీలోనూ నిరాశే..

ఆర్చరీ విభాగంలో భారత్‌కు ఎక్కువ పతకాలు వస్తాయని ఆశించినా ప్రయోజనం లేకపోయింది. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాధవ్ 3వ సీడ్‌కు ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. వీరు క్వార్టర్‌ఫైనల్లో 6వ సీడ్ టర్కీ చేతిలో ఓటమిపాలయ్యారు. వ్యక్తిగత విభాగంలో ధీరజ్ షూట్ ఆఫ్‌లో ఓటమిపాలవ్వగా.. మిక్స్‌డ్ విభాగంలో ధీరజ్ బొమ్మదేవర-అంకిత భకత్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరి పతక రేసుకు దగ్గరల్లో నిష్క్రమించారు. స్టార్ మహిళా దీపిక కుమారి వ్యక్తిగత విభాగంలో క్వార్టర్‌ఫైనల్‌కు పతకానికి చేరి పతకంపై ఆశలు రేపినా సెమీస్‌కు చేరడంలో విఫలమైంది.

స్కీట్‌లో ఒక్క పాయింట్‌తో..

స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పతక పోరులో భారత్ ఒక్క పాయింట్ తేడాతో పతకం కోల్పోయింది. భారత షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జిత్ సింగ్ ద్వయం 43-44 చైనా జోడి జియాంగ్, జియాన్లిన్ చేతిలో ఓడింది.ఇక పురుషుల సింగిల్ స్కల్స్‌లో బల్‌రాజ్ పన్వార్ 4వ స్థానంలో నిలిచి తృటిలో పతకాన్ని చేజార్చుకున్నాడు.

రోహిత్, కోహ్లీకి విశ్రాంతి

దులీప్ ట్రోఫీకి కెప్టెన్లను ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: దేశవాళీ సీజన్ దులీప్ ట్రోఫీ సెప్టెంబరు 5నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడట్లేదు. మొదటి రౌండ్ మ్యాచ్‌లకు ప్రకటించిన జట్లలో వీరిద్దరి పేర్లు లేవు. అలాగే జస్ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్, రింకు సింగ్‌లను కూడా ఎంపిక చేయలేదు. సెప్టెంబర్ 5 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, బెంగళూరు వేదికలుగా 2024 దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ జరగనుంది. ఇందులో రాణించిన ఆటగాళ్లను బంగ్లాదేశ్ సిరీస్‌కు ఎంపిక చేయనుంది. టెస్టు సిరీస్‌కు ఎంపికైతే వారి స్థానంలో ఇతరులకు అవకాశం కల్పిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ సాధిస్తే దులీప్ ట్రోఫీలో ఆడనున్నాడు. సీనియర్ ఆటగాళ్లు గతంలో దేశవాళీ సీజన్‌లకు దూరంగా ఉండడంతో బిసిసిఐ కొరడా ఝుళిపిస్తోంది. ప్రతి క్రికెటర్ తప్పనిసరిగా దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆడాలని, బిసిసిఐ అనుమతి లేకుండా దూరంగా ఉంటే చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో సీనియర్ ఆటగాళ్లంతా టోర్నమెంట్ బరిలోకి దిగుతున్నారు. గతంలో దేశవాళీ సీజన్‌లకు దూరంగా ఉంటున్న కారణంగా శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌లకు ఐసిసి టి20 ప్రపంచకప్ టీమిండియా జట్టులో చోటు దక్కని సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, మహ్మద్ షమీతోపాటు కొందరు క్రికెటర్లకు మాత్రమే ప్రస్తుతం బిసిసిఐ అనుమతి మంజూరు చేసింది.

బౌలింగ్ కోచ్‌గా మోర్నె మోర్కెల్

టీమిండియా పురుషుల క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ మోర్నె మోర్కెల్‌ను నియమించారు. ఈ విషయాన్ని బిసిసిఐ కార్యదర్శి జే షా ధ్రువీకరించారు. మోర్కెల్‌కు గతంలో పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా చేసిన అనుభవం ఉంది. భారత్ వేదికగా 2023లో జరిగిన ఐసిసి వన్డే ప్రపంచకప్ జరిగిన సమయంలో పాక్ బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్ ఉన్నాడు. గతంలో అతను ఐపిఎల్‌లోనూ ఆడాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్ల తరఫున అతను ప్రాతినిధ్యం వహించాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్ 1నుంచి మోర్కెల్ బాధ్యతలు స్వీకరించనున్నాడు.

జట్లు...

టీమ్-ఎ: శుభ్‌మన్(కెప్టెన్), అగర్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, కెఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కొటియన్, కుల్దీప్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్, కావేరప్ప, కుషగ్ర, సుశ్వంత్ రావత్.

టీమ్-బి: అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), జైస్వాల్, సర్ఫరాజ్, రిషబ్ పంత్, ముషీర ఖాన్, నితీశ్ కుమార్, సుందర్, జడేజా, సిరాజ్, యశ్ దయాల్, ముఖేశ్ కుమార్, రాహుల్ చాహర్, సాయి కిషోర్, మోహిత్ అవస్థి, జగదీశన్(వికెట్ కీపర్).

టీమ్-సి: గైక్వాడ్(కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటీధార్, అభిషేక్ పోరెల్, ఆర్యన్ జుయల్(వికెట్ కీపర్లు), సూర్యకుమార్ యాదవ్, బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకెన్, మానవ్ సుథార్, ఉమ్రన్ మాలిక్, విజయ్ కుమార్, ఖంబోజ్, హిమాన్షు చౌహాన్, మార్కండే, సందీప్ వారియర్.

టీమ్-డి: శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), అథర్వ తైడే, యశ్ దూబే, పడిక్కల్, ఇషాక్ కిషన్(వికెట్‌కీపర్, శ్రీకర్ భరత్(వికెట్ కీపర్లు), రికీ బుయ్, శరన్ష్ జైన్, అక్షర్ పటేల్, ఆర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే, హర్షిత్ రాణా, దేశ్‌పాండే, సెన్‌గుప్తా, సౌరభ్ కుమార్.

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు				
వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. **HHEVJW00313333** 1. కోట నరేష్ కుమార్ 2. కోట శిరీష	ఫ్లాట్ నం. ఎస్‌ఎఫ్-02, రెండవ అంతస్తు, ఫార్చ్యూన్ అవెన్యూ, డోర్ నం. 6-192 దగ్గర, ఆర్.ఎస్ నం. 74/9ఎ మరియు 9బి, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్, కృష్ణ- 521108, ఆంధ్రప్రదేశ్.	03.06.2024	22.07.2024 నాటికి రూ. **8,88,946.72/-** (ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే)
2.	రుణ ఖాతా నం. **HHLVJW00313068** 1. కోట నరేష్ కుమార్ 2. కోట శిరీష	ఫ్లాట్ నం. ఎస్‌ఎఫ్-02, రెండవ అంతస్తు, ఫార్చ్యూన్ అవెన్యూ, డోర్ నం. 6-192 దగ్గర, ఆర్.ఎస్ నం. 74/9ఎ మరియు 9బి, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్, కృష్ణ- 521108, ఆంధ్రప్రదేశ్.	03.06.2024	22.07.2024 నాటికి రూ. **10,41,837.45/-** (పది లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మరియు నలభై అయిదు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, ''బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి.''

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ కోసం
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
అధీకృత అధికారి

స్థలం : కృష్ణ

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: ''చోలా క్రెస్ట్'', సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
శాఖా కార్యాలయం : 2వ అంతస్తు, డో.నం.23ఎ-8-10-1, బెండపూడి వీధి, రామచంద్రరావు పేట, 35 డివిజన్, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లా-534002.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇందు తదుపరి 'చట్టం'గా పిలువబడును క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఎఫ్)లో పేర్కొన్న సదరు తేదీలపై ఇందు దిగువ కాలం (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టబడిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది.
రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నం. [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బకాయి మొత్తం [D]	స్వాధీనత తేది [E]
[A] 1.	**లోన్ ఎకౌంట్ నం.: HE01LUR00000023091 : రామకృష్ణ నిడమానూరి (దరఖాస్తుదారు)**, డో.నం.4-120/1, ముందూర్ గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. **శ్రీ.సుబ్రమణ్య కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ (సహ దరఖాస్తుదారు)**, డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. భాగవన్ నిడమానూరి (సహ దరఖాస్తుదారు), డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. **గీతా కుమారి నిడమానూరి (సహ దరఖాస్తుదారు)** డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452. సీతా సుబ్రమణ్యం ఏజెన్సీ (సహ దరఖాస్తుదారు) డో.నం.4-120/1, ముందూరు గ్రామం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534452.	06-06-2024	06-06-2024 నాటికి రూ.**1,03,03,010/-** మరియు దానిపై వడ్డీ.	13-08-2024
	స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి, కమవరపుకోట సబ్ రిజిస్ట్రీ, ముందూరు పెదవేగి మండలం, కమవరపుకోట వద్ద ఉన్న ఆర్‌సిసి భవనం అందులో దక్షిణం వైపు డో.నం.4-120/1 తో పాటు సైట్ విస్తీర్ణం 343 చ.గ.లు. (286-885) మరియు ఆర్.ఎస్.నం.187/1లో మూల్యాంకనం నం.1093 తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : తూర్పు :** పుసునూరి వెంకటేశ్వరరావు ఆస్తి 32-0 అ.లు., **దక్షిణం :** గ్రామచావడి 98-0 అ.లు., **పడమర :** ఏలూరు నుండి జంగారెడ్డిగూడెం వరకు హైవే రోడ్డు 31-0 అ.లు., **ఉత్తరం :** కొండూరు సుబ్రమణ్యం మరియు బలుసు వెంకట రత్నం ఆస్తి 98-0 అ.లు.			
2.	**లోన్ ఎకౌంట్ నం.: HE01LUR00000021923 : నరేష్ మద్దిపాటి సుబ్బారావు మద్దిపాటి (దరఖాస్తుదారు)**, ఆర్ఎస్.నం.232-4ఎ, ఆదమిల్లి గ్రామం ఎన్ఎ, కమవరపుకోట గ్రామం-534449. **లక్ష్మీ ఫ్రూట్స్ ఎక్స్‌పోర్ట్ (సహ దరఖాస్తుదారు)**, డో.నం.2-72, ఆడమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534449. **లక్ష్మి డైరీ ఫారం (సహ దరఖాస్తుదారు)**, ఆర్.ఎస్.నం.232-4ఎ, ఆడమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534449. లక్ష్మి మద్దిపాటి, (సహ దరఖాస్తుదారు), డో.నం.2-72, ఆడమిల్లి గ్రామం, కమవరపుకోట గ్రామం, పశ్చిమ గోదావరి-534449 ఆంధ్రప్రదేశ్.	22-03-2024	22.03.2024 నాటికి రూ.**34,70,158/-** మరియు దానిపై వడ్డీ.	13-08-2024
	స్థిరాస్తి వివరణ : పశ్చిమ గోదావరి జిల్లా, కమవరపు కోట సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా, కమవరపుకోట వద్ద ఉన్న ఆడమిల్లి గ్రామం ఆర్.ఎస్.నం.284/2 లోని డో.నం.2-72 దక్షిణం వైపు ఎ.లు. 0-29 సెంట్లు. సైట్ విస్తీర్ణం 726 చ.గ.లు. (607 చ.మీ.లు.) లేదా ఎ.లు. 0-15 సెంట్లు. తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** చిలుకూరి గాంధీ ఆస్తి, **పడమర :** ఉప్పలపాటి వెంకటేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం :** మద్దిపాటి కృష్ణ కిషోర్ ఆస్తి.			

తేది: 16-08-2024
ప్రదేశం: కమవరపుకోట
సం/- అధీకృత అధికారి
మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఇజ్రాయిల్‌కు మరో విడత అమెరికా ఆయుధాలు!

- **2వేల కోట్ల డాలర్ల విలువైన ఆయుధ సరఫరాకు పచ్చజెండా**
- **గాజాలో 40వేలు దాటిన మృతులు**

గాజా, వాషింగ్టన్ : ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఎంత మొత్తుకుంటున్నా పెడచెవిన పెట్టి మూర్ఖంగా, నిరంకుశంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తుంటే, దానికి మద్దతుగా అమెరికా తన వంతు సాయాన్ని అందిస్తూ దాడులకు ఆజ్యం పోస్తోంది. తాజాగా ఇజ్రాయిల్‌కు 2వేల కోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాల అమ్మకాలకు అమెరికా పచ్చజెండా ఊపింది. హమాస్ చీఫ్ హనియె హత్యకు ప్రతీకారంగా తాము ఇజ్రాయిల్ దాడులు చేసి తీరుతామని ఇప్పటికే ఇరాన్, మరోవైపు హిజ్బుల్లా ప్రకటించిన నేపథ్యంలో ఆ దాడులకు సమాయత్తమయ్యేలా ఆయుధాలను అమెరికా అందచేస్తోంది. గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ బలగాలు పదే పదే ఉల్లంఘిస్తున్నాయని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నా అమెరికాకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఇజ్రాయిల్‌కు వత్తాసు పలుకుతునే వుంది. తాజాగా ఆమోదించి ఆయుధాల అమ్మకాల్లో యుద్ధ విమానాలు, క్షిపణులు వున్నాయని అమెరికా విదేశాంగ శాఖ మంగళవారం ప్రకటించింది. ఇజ్రాయిల్ ఆత్మరక్షణ సామర్ధ్యాన్ని సముపార్జించుకోవడం అమెరికా జాతీయ ప్రయోజనాలకు కీలకమని అందువల్లే ఇజ్రాయిల్‌కు భద్రతకు అమెరికా కట్టుబడి వుందని విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించారు. బోయింగ్ ఎఫ్-15 యుద్ధ విమానాలు, గాల్లో నుండి గాల్లోకి ప్రయోగించగల అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ క్షిపణులు, 120ఎంఎం ట్యాంక్ మందుగుండు, శక్తివంతమైన మోర్టార్లు, వ్యూహాత్మకమైన వాహనాలు ఇలా పలు రకాలు ఇజ్రాయిల్‌కు అందించే వాటిలో వున్నాయి. 50కి పైగా యుద్ధ విమానాలతో సహా కొన్ని ఆయుధాలను అందచేయడానికి సంవత్సరాలు కూడా పట్టవచ్చని భావిస్తున్నారు. 50వేల మోర్టార్ కాట్రిడ్జ్‌లు, 33వేల ట్యాంక్ షెల్స్‌తో సహా పలు పరికరాలు త్వరలో ఇజ్రాయిల్ చేరనున్నాయి. ప్రస్తుత, భవిష్యత్ శత్రు భయాలను ఎదుర్కొనడానికి ఈ ట్యాంక్ షెల్స్ బాగా ఉపయోగపడతాయని అమెరికా వ్యాఖ్యానించింది.

గాజాలో 56మంది మృతి

గత 24గంటల్లో గాజాలో 36మంది మరణించగా, బుధవారం ఉదయం సెంట్రల్, దక్షిణ గాజాల్లో జరిగిన దాడుల్లో మరో 20మంది మరణించారు. తాజా దాడులతో గాజాలో మృతుల సంఖ్య 40వేలు దాటింది. ఆక్రమిత్ వెస్ట్ బ్యాంక్‌లోని తమున్ పట్టణంపై ఇజ్రాయిల్ భద్రతా బలగాలు బుధవారం ఉదయం జరిపిన డ్రోన్ దాడిలో ఐదుగురు చనిపోయారు. గాజాలో ఇటీవల స్కూలుపై జరిగిన దాడి ఇజ్రాయిల్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిందేనని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సంస్థ భద్రతా మండలికి తెలియచేసింది. ఇటీవల పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడాన్ని ఇజ్రాయిల్ ముమ్మరం చేసిందని పేర్కొంది. ఖాన్ యూనిస్‌పై ముమ్మరంగా దాడులు జరుపుతామని తక్షణమే ప్రజలు వెళ్ళిపోవాలని ఇజ్రాయిల్ ఆర్మీ మళ్ళీ ఆదేశాలు జారీ చేసింది. ఖాన్‌యూనిస్ పట్టణంపై జరిపిన తాజా దాడిలో ముగ్గురు పిల్లలతో సహా ఐదుగురు మరణించారు.

థాయిలాండ్ ప్రధాని తొలగింపు

బ్యాంకాక్ : నైతిక ఉల్లంఘనకు పాల్పడ్డారన్న అభియోగంపై థాయిలాండ్ ప్రధాని శ్రేట్టా థావిసిన్‌ను పదవి నుండి తొలగిస్తూ థాయిలాండ్ న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. వారం రోజుల క్రితమే ప్రధాన ప్రతిపక్షాన్ని కోర్టు రద్దు చేయడం ఆ వెంటనే ఈ తాజా పరిణామంతో థాయి రాజకీయాలు పెను కుదుపునకు గురయ్యాయి. కోర్టు అధికారికి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో జైలు శిక్ష అనుభవించిన వ్యక్తిని కేబినెట్ మంత్రిగా నియమించి ప్రధాని నైతిక ఉల్లంఘనకు పాల్పడ్డారని రాజ్యాంగ న్యాయస్థానం తీర్పు చెప్పింది. కొత్త ప్రధానిని పార్లమెంట్ ఎన్నుకునేవరకు మంత్రివర్గమే ఆపద్ధర్మ పాలన సాగిస్తుందని కోర్టు పేర్కొంది. కాగా ప్రధానిని నియమించేందుకు పార్లమెంట్‌కు ఎలాంటి కాలపరిమితిని విధించలేదు. ఏప్రిల్‌లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ జరిగినపుడు పిచిత్ చున్‌బన్‌ను కేబినెట్‌మంత్రిగా శ్రేట్టా నియమించారు. 2008లో కోర్టు ధిక్కార అభియోగాలపై పిచిత్ ఆరు మాసాల పాటు జైలు శిక్ష అనుభవించారు. జైలు శిక్ష అనుభవించడంతో పాటూ పిచిత్ వ్యవహార శైలి నిజాయితీగా లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన తర్వాత కూడా ఆయనను కేబినెట్ మంత్రిగా నియమించి నైతిక విలువలను ప్రధాని ఉల్లంఘించారని కోర్టు పేర్కొంది. తన నియమాకంపై తీవ్ర విమర్శలు రావడంతో పిచిత్ కొద్ది వారాల క్రితమే తన పదవికి రాజీనామా చేశారు.

జెండా పండుగకు ఎర్రకోట ముస్తాబు

- **కట్టుదిట్టమైన భద్రత**
- **ఆరు వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబు అయింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మువ్వెన్నల జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడు తారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడే చెక్‌పాయింట్లు పెట్టారు.. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న దేశ క్రీడాకారులను కూడా ఆహ్వానం పంపింది. దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 45 మంది లఖ్‌పతీ దీదీలు, 30 మంది డ్రోన్ దీదీలను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘనమైన వేడుకను చూడటానికి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన దాదాపు 2,000 మంది సంప్రదాయ వేషధారణలో హాజరయ్యేందుకు ఆహ్వానించారు. మైగవ్, ఆకాశవాణి భాగస్వామ్యంతో రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన వివిధ ఆన్‌లైన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 3,000 మంది కూడా వేడుకల్లో భాగమవుతారు. యువత, ఆదివాసీ సమాజం, రైతులు, మహిళలు, ఇలా రకరకాల జీవన విధానాలకు చెందిన వారు ప్రత్యేక అతిథులుగా రానున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల సహకారంతో వేర్వేరు రంగాల్లో ఘనత సాధించిన వారు కూడా ప్రత్యేక అతిథులుగా వేడుకలకు హాజరవుతారు.

హసీనాపై రెండో కేసు నమోదు

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై బుధవారం రెండో కేసు నమోదైంది. 2015లో ఒక లాయర్‌ను కిడ్నాప్ చేశారనే ఆరోపణలపై హసీనా, ఆమె పూర్వపు కేబినెట్ సభ్యులు పలువురిపై బలవంతపు అదృశ్యం కేసు దాఖలు చేశారు. మంగళవారం ఆమెపై హత్య కేసు నమోదు కాగా, ఇది రెండోది. హసీనా ప్రభృతులపై బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు న్యాయవాది సోహెల్ రాణా కేసు దాఖలు చేశారని డైలీ స్టార్ పేర్కొంది. ఆరోపణలనే కేసుగా నమోదు చేయాల్సిందిగా ఢాకా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఆదేశించింది. 2015 ఫిబ్రవరి 10న తనను బలవంతంగా నిర్బంధంలోకి తీసుకుని వాహనంలో ఎక్కించి ఎలక్ట్రిక్ షాక్‌లు ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేశారని, ఆ తర్వాత వివిధ రకాలుగా చిత్ర హింసలు పెట్టారని, ఆగస్టులో తనను విడిచిపెట్టారని బాధితుడు పేర్కొన్నాడు. ఆ ప్రకటననే కేసుగా నమోదు చేశారు. ఈ కేసులో హసీనాతో పాటు మాజీలైన హోం మంత్రి, న్యాయశాఖ మంత్రి, ఐజి, రాపిడ్ యాక్షన్ బెటాలియన్ మాజీ డైరెక్టర్‌జనరల్, మరో 25మంది బెటాలియన్ సభ్యులపై కేసు నమోదైంది.

HEMADRI CEMENTS LIMITED

Address: Vedadri Village, Jaggaiahpeta Mandal, Krishna Dist (A.P) - 521 457
Statement of Unaudited Financial Results for the 1st Quarter ended 30-06-2024 pursuant to Regulation 33 of SEBI (LODR) Regulations, 2015 CIN : L26942AP1981PLC002995

(Rupees in Lakhs unless otherwise stated)

S.No.	Particulars	Three Months' Ended			Year Ended
		30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024
		UnAudited	UnAudited	UnAudited	Audited
1	**Revenue from Operations**	652.96	1,436.22	1,448.16	5,585.93
2	Other Operating Income	-	-	-	-
3	Other Income	14.47	21.41	36.56	100.30
	Total Income	**667.43**	**1,457.63**	**1,484.72**	**5,686.23**
4	**Total Expenses**	**1,707.55**	**1,896.62**	**1,940.49**	**6,967.72**
5	**Profit Before Tax and Exceptional Items(3-4)**	**(1,040.12)**	**(438.99)**	**(455.77)**	**(1,281.49)**
6	Exceptional items				
7	**Profit Before Tax (5-6)**	**(1,040.12)**	**(438.99)**	**(455.77)**	**(1,281.49)**
	Excess Provision reversed			(0.94)	
8	**Tax Expense**				
	Current Tax	-	-	-	-
	MAT credit	-	-		-
	Deferred Tax	-	**(188.32)**	-	**(188.32)**
	Net Tax Expense / (Benefit)	-	**(188.32)**	-	**(188.32)**
9	Net Profit / (Loss) for the period	**(1,040.12)**	**(250.67)**	**(454.83)**	**(1,093.17)**
10	**Other Comprehensive Income**				
	(i)Items that will not be reclassified to Profit and Loss	-	**(35.32)**	-	**(35.32)**
	ii) Income Tax on above	-	(9.18)	-	(9.18)
	Other Comprehensive Income	-	(26.14)	-	(26.14)
11	**Total Comprehensive Income (Comprising Profit and Other Comprehensive Income) (9+10)**	**(1,040.12)**	**(276.81)**	**(454.83)**	**(1,119.31)**
	PAID UP CAPITAL (66,70,000 nos's of equity share of Rs 10/- each)	**667.00**	**667.00**	**667.00**	**667.00**
12	Earnings Per Share				
	(a) Basic Rs.	(15.59)	(3.76)	(6.82)	(16.39)
	(b) Diluted Rs.	(15.59)	(3.76)	(6.82)	(16.39)

Notes:
1.The Company's business operations comprises of a single segment viz., cement.
2. Accumulated stock of Clinker worth INR 7.37 Cr has been written off during the quarter, as it was not suitable for cement production based on technical evaluation.
3. The Above Statement has been prepared to the extent applicable, in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 prescribed under Section 133 of the Companies Act, 2013 and Other recognised Accounting Practices and Policies adopted by the Company w.e.f 01.04.2018.
4. In the view of loss in this three months ended, Income tax/ Deferred tax provision is not considered and the same will be considered in subsequesnt quarters/at year end.
5. The above Unaudited Results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on 14-08-2024
6. Previous period numbers have been regrouped wherever necessary.

For Hemadri Cements Limited
Dr. Sivasamy Raju
Director
DIN:06961330

Place : Chennai
Date : 14-08-2024

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/8(6) ప్రకారం)

వీరికి : ఋణగ్రహీతలు: మెస్సర్స్ టైల్ వరల్డ్, ప్రొప్రయిటర్ : **శ్రీ వాసేపల్లి రామకృష్ణారెడ్డి**, తండ్రి : జయ రామిరెడ్డి, డి.నెం.6-4-121, అరండల్‌పేట, 4/5వ లేన్, గుంటూరు - 522002. **2వ చిరునామా : శ్రీ వాసేపల్లి రామకృష్ణారెడ్డి**, తండ్రి : జయరామిరెడ్డి, ఇ.నెం.20-5-681/1, ముత్యాలరెడ్డి నగర్, 4వలైన్, గుంటూరు - 522007. **తనఖాదారులు/సహ-ఋణగ్రహీత/హామీదారులు: శ్రీమతి వాసేపల్లి విజయలక్ష్మి**, భర్త : వి. రామకృష్ణారెడ్డి, ఇ.నెం. 25-18-99, ఫ్లాట్ నెం.102, లక్ష్మీ నరసింహ ఎన్‌క్లేవ్, సంపత్ నగర్, మెయిన్ రోడ్డు, గుంటూరు - 522004. **2వ చిరునామా : శ్రీమతి వాసేపల్లి విజయలక్ష్మి**, భర్త : వి. రామకృష్ణారెడ్డి, ఇ.నెం.20-5-681/1, ముత్యాలరెడ్డి నగర్, 4వలైన్, గుంటూరు - 522007. **లేటు శ్రీమతి వాసేపల్లి పుష్పవతి గారి చట్టరీత్యా వారసులు: 1. శ్రీ వాసేపల్లి జయరామిరెడ్డి**, తండ్రి : వి. గోవిందరెడ్డి, డి.నెం.25-16-72, 13వ లేన్, శ్రీనివాసరావు తోట, గుంటూరు - 522004. **2. శ్రీ వాసేపల్లి ప్రతాప్ రెడ్డి**, తండ్రి : జయరామిరెడ్డి, డి.నెం.25-16-72, 13వ లేన్, శ్రీనివాసరావు తోట, గుంటూరు - 522004. **3. శ్రీమతి కాకుమాను పద్మజ**, తల్లి : లేటు వాసేపల్లి పుష్పవతి, డి.నెం. 12-20-26, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు - 522601.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి శ్రీమతి వాసేపల్లి పుష్పవతి & శ్రీమతి వాసేపల్లి విజయలక్ష్మి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది: 14-03-2022**న ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు. పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.12.08.2022**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు. ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్‌కు** చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరత్రా ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును. మీరు ప్రైవేట్ అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది. ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది: 14-03-2022 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటి వరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, రామచంద్రాపురం అగ్రహారం, పట్టా నెం.1053, వార్డు నెం.29, బ్లాక్ నెం.20,21, డి.నెం.4/1 లోని ఎ.10.78 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో 211 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆస్తి. (సమీప డోర్ నెం.25-16-72) **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు - 34'-6", **దక్షిణం :** సంఘం యొక్క సభ్యుల స్థలం - 53'-0", **పడమర:** సంఘం యొక్క సభ్యుల స్థలం - 36'-0", **ఉత్తరం :** సంఘం యొక్క సభ్యుల స్థలం - 55'-0".
ఈ హద్దులలోని 211.00 చ॥గ॥లు లేదా 176.43 చ॥మీ॥ల ఖాళీ స్థలం శ్రీమతి వాసేపల్లి పుష్పవతి గారి పేరున కలదు.
ఆస్తి-2 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం శివారు, లాలాపురం గ్రామ పంచాయితీ పరిధిలో, అంకిరెడ్డిపాలెం డి.నెం.289/ఎ లోని ఎ.1.23 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.80 సెంట్లు, వి.జి.టి.ఎమ్.వుడా, విజయవాడ నుండి ఆమోదం పొందిన ఎల్‌పి నెం.23/2012 ప్రకారం గల ప్లాట్ నెం.128 స్థలం. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.138 స్థలం- 30'-0", **దక్షిణం :** ప్లాట్ నెం.127 స్థలం - 60'-0", **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 30'-0", **ఉత్తరం :** ప్లాట్ నెం.129 స్థలం - 60'-0".
ఈ హద్దులలోని 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల ఖాళీ స్థలం శ్రీమతి వాసేపల్లి విజయలక్ష్మి గారి పేరున కలదు.

తేది : 08-08-2024
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి - 400013. CIN No. U67190MH2008PLC187552 Contact No. (022) 61827414, (022) 61827375

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని,దిగువ చూపినట్లుగా తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటాయి
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం	రుణ ఖాతా నెం.	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
1.	9595395 & 9597879	శ్రీ గోపాల కోటేశ్వర రావు (రుణగ్రహీత) మరియు శ్రీమతి పొరేపల్లి సుకన్య (సహ-రుణగ్రహీత)	రూ. 12,69,660/- (రూపాయలు పన్నెండులక్షల అరవై తొమ్మిదివేల ఆరు వందల అరవై మాత్రమే) & డిమాండ్ నోటీసు తేదీ: 22-05-2024	13 ఆగష్టు, 2024

సెక్యూర్డు అసెట్స్/స్థిరాస్తుల వివరణ:
ఐటం నెం.1: (పత్రం నెం.2960/2009 ఆధారంగా కవరుచేసిన ఆస్తి): విస్సన్నపేట, గ్రామ పంచాయితీ ప్రాంతం, విస్సన్నపేట సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్.ఎస్.నెం.408/4ఎ లోని 36.0 విస్తీర్ణపు స్థలంలోని ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** జి.కోటేశ్వరరావు ఆస్తి 36.0 అ.లు, **దక్షిణం:** ఏ పూర్ణచంద్రరావు ఆస్తి 09.0 అ.లు, **పడమర:** బివిఎస్ మధుసూధనరావు ఆస్తి 36.0 అ.లు, **ఉత్తరం:** ఉమ్మడి మార్గం 09.0 అ.లు. **ఐటం నెం.2: (పత్రం నెం.1679/1998 ఆధారంగా కవరుచేసిన ఆస్తి):** విస్సన్నపేట, గ్రామ పంచాయితీ ప్రాంతం, విస్సన్నపేట సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్.ఎస్.నెం.408/4ఎ లోని 180.0 విస్తీర్ణపు స్థలంలోని ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** పంచాయితీ బజార్ 36.0 అ.లు, **దక్షిణం:** ఏ పూర్ణచంద్రరావు ప్రహరి గోడ 45.0 అ.లు, **పడమర:** బివిఎస్ మధుసూధనరావు ఆస్తి 36.0 అ.లు, **ఉత్తరం:** ఉమ్మడి మార్గం 09.0 అ.లు.
ఐటం నెం.లు 1 + 2 (36 +180)= 216 చ.గ.ల పూర్తి విస్తీర్ణపు సైటు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 13-08-2024
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

డిమాండ్ నోటీసు

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

సిఐఎన్: యు67100ఎంహెచ్2007పిఎల్‌సి174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కాలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద,

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, వారికి జారీచేసిన మరియు దిగువ ఇచ్చిన సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా, దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు.
పైవాటితో సంబంధించి, ఇందుమూలంగా మరోసారి ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజుల్లోగా, ఇఎఆర్‌సి కి ఇందు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడినట్లైతే ఏవేని, ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందాల క్రింద దిగువ పేర్కొనబడిన తేదీల నుండి చెల్లించు వాస్తవ తేదీ/చెల్లించు తేది వరకు రుణగ్రహీతలను సదరు డిమాండ్ నోటీసులో వివరించినట్లుగా తదుపరి వడ్డీతో పాటు, దిగువ సూచించిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. రుణాల బాకీని తిరిగి చెల్లించుట కొరకు హామీగా, సదరు రుణగ్రహీతచేత దిగువ అసెట్‌ను ఇఎఆర్‌సికి తాకట్టుపెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు పేరు/ రుణ ఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
4.	1) శ్రీ సుబాని షేక్ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి షేక్ నాగూర్ బీ ("సహ-రుణగ్రహీత") ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100199	10-07-2024 and రూ.25,89,937.28/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసారావుపేట్ - రిజిస్ట్రేషన్ జిల్లా, నరసారావుపేట్ సబ్-డిట్రిక్ట్, నరసారావుపేట్ మున్సిపల్ ఏరియా, రైల్వే ట్రాక్ ఉత్తరం వైపు, కరణంగారి వీధి, తూర్పు వైపు వరవకట్ లోకాలిటి, నరసారావుపేట్ మున్సిపల్ పాత వార్డు-3, కొత్త వార్డు నం.10, పాత సర్వే నం. డోర్ నం.351/జి ఎ-2, కవరైన విస్తీర్ణం ఎక.12.84సెంట్లు, టి.ఎస్.నం.1530, బ్లాక్ నం.1/20, అసెస్మెంట్ నం. 3889, కవరైన విస్తీర్ణం 82.72చ.గ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** షేక్ గోలి సైదా యొక్క దాబా ఇల్లు 42 3/4అ.లు, **దక్షిణం:** మున్సిపల్ బజార్, 17.5అ.లు, **పడమర:** షేక్ సైదా టాట్చ్‌డ్ ఇంటి ఈవ్స్ స్పేస్, 42 3/4అ.లు, **ఉత్తరం:** షేక్ చాంద్ బికు చెందిన టాట్చ్‌డ్ ఇల్లు, సదరు నంబరులో 17.5అ.లు, పల్నాడు, ఆం.ప్ర (522601) వద్ద దానిపై ఉన్న అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 700చ.అ.ల నిర్మిత ఆర్‌సిసి దాబా ఇంటి 15 యార్డు వెనుక 82.72చ.గ.లు లేదా 69.48చ.మీ.లులో కవరైనది.		
5.	1. శ్రీ వేముల చిన్నవెంకటేశ్వర్లు ("రుణగ్రహీత"), 2. శ్రీమతి వేముల కుచ్చులదేవి ("సహ-రుణగ్రహీత"), ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100207	10-07-2024 and రూ.18,05,876.64/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: ఐటెం నం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గతంలో పొత్తూరు గ్రామపంచాయితీ ఏరియా, ఇప్పుడు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధుల్లో, పొత్తూరు గ్రామ కంఠం, డోర్ నం.273, కవరైన విస్తీర్ణం ఎక.23.30సెంట్లు, కుగాను 65చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** గోనం కోటేశ్వర రావు ఆస్తి; **దక్షిణం:** సర్కార్ బాజారు, **పడమర:** చిన్నత లక్ష్మయ్య ఆస్తి, **ఉత్తరం:** దివి రంగాచార్యులు ఆస్తి, ఈ సరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 65చ.గ.లు లేదా 54.60చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **ఐటెం నం.2:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గతంలో పొత్తూరు గ్రామపంచాయితీ ఏరియా, ఇప్పుడు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధుల్లో, పొత్తూరు గ్రామ కంఠం, డోర్ నం.273, కవరైన విస్తీర్ణం ఎక.22.25సెంట్లు, కుగాను 83 1/3చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** వలి బేగ్ సైటు 38అ.లు; **దక్షిణం:** బాజారు, 21అ.లు, **పడమర:** గోగిశెట్టి నాగ భూషణం ఇల్లు 37అ.లు, **ఉత్తరం:** దివి కమలమ్మ సైటు, 19అ.లు, ఈ సరిహద్దుల్లో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 65చ.గ.లు + 83.1/3చ.గ.లు= 148.1/3 విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇల్లు.		
6.	1. శ్రీ షేక్ రియాజ్ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి షేక్ షాహిదా ("సహ-రుణగ్రహీత") ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/16/100240	10-07-2024 and రూ.11,02,927.51/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిట్రిక్ట్, నంబూరు గ్రామపంచాయితీ ఏరియా, నంబూరు గ్రామం, డోర్ నం.395, ఎక.0.75సెంట్ల విస్తీర్ణంలో కవరైన మరియు దానిని ఇంటి ఫ్లాట్లుగా విభజించి మరియు అట్టి వాటిలో ఒక ఫ్లాటు విస్తీర్ణం 170చ.గ.లు పడమర వైపు సైటునకుగాను 50చ.గ.లు విస్తీర్ణంలో కవరైన ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** షేక్ నాగుల్ మీరాకు చెందిన ఆస్తి, **దక్షిణం:** షేక్ రజాక్ ఆస్తి, **పడమర:** తమ్మ బ్రహ్మా రెడ్డి సైటు, **ఉత్తరం:** ఉమ్మడి బాజారు, ఈ పై సరిహద్దుల్లో దానిపై ప్రస్తుత నిర్మాణాలన్నింటితో 50చ.గ.లు లేదా 41.80చ.మీ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి దాబా ఇల్లు.		
7.	1. శ్రీ నాగేశ్వర రావు తురక ("రుణగ్రహీత"), 2. శ్రీమతి తురక నాగరంట్ ("సహ-రుణగ్రహీత"), 3. తురక శివయ్య ("సహ-రుణగ్రహీత"), ఎల్ఎఎన్: హెచ్ఎం/0219/హెచ్/17/100119	10-07-2024 and రూ.16,04,873.62/-	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-484 మరియు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
	ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామపంచాయితీ ఏరియా, గోరంట్ల గ్రామం, డోర్ నం.469/3-సి, ఎక.2.50సెంట్ల విస్తీర్ణంలకుగాను కవరైన, అసెస్మెంట్ నం.797, 859, డోర్ నం.6-28/1, విస్తీర్ణం 108.4చ.గ.ల్లో కవరైన ఆర్‌సిసి దాబా ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** పంచాయత్ రోడ్, 16అ.లు, **పడమర:** తురక నాగేశ్వర రావు ఆస్తి, 61అ.లు, **ఉత్తరం:** తురక కృష్ణా రావు ఆస్తి, 16అ.లు, **దక్షిణం:** వెండీ యొక్క మిగతా ఆస్తి, 61అ.లు, ఈ పై సరిహద్దుల్లో దానిపై నిర్మించబడిన నిర్మాణాలన్నింటితో 108.4చ.గ.లు లేదా 90.63చ.మీ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు.		

ఒకవేళ పై చెప్పినట్లుగా ఇఎఆర్‌సికు సదరు రుణగ్రహీతలు చెల్లించుటలో విఫలం చెందిన, అన్ని ఖర్చులుగా, సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైనసే, వర్తించు రూల్స్ మరియు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై ఇఎఆర్‌సి చర్యలు తీసుకొనేందుకు ముందుకు సాగుతుంది. రుణగ్రహీతలు ఇఎఆర్‌సి యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనులేనిదే, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలలో పై చెప్పిన ఆస్తులను బదిలీచేయుట నుండి చట్టం క్రింద నిషేదింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించిన మరియు వివాదాలు కలిగించిన ఎవరైనా వ్యక్తి, జైలు శిక్షకు మరియు/లేదా జరిమానాకు బాధులగుదురు.

తేది: 16.08.2024
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి,
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss
Asset Reconstruction

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తాను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం.	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	45147321.	ఆస్తి పై రుణం	1. దొడ్డాక నాగ వీరేంద్ర, 2. దొడ్డాక శ్రీనివాసరావు, 3. దొడ్డాక శివనాగ మల్లేశ్వరి	31.07.2024	INR 30,09,611.14/-

ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-522213, తెనాలి, గుంటూరు, గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి ఉపజిల్లా, చేబ్రోలు మండలం, సేకురు గ్రామ పంచాయతీ ఏరియా,సేకురు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.260 విస్తీర్ణం 963.7 చ.గ.లు. బయట ఎ.లు. 1.86 సెంట్లు., డో.నం.7-2, మూల్యాంకనం నం.1059, డో.నం.7-2/1 తో అన్నీ సౌలభ్య హక్కులు, మరియు హద్దులు : **తూర్పు : ఎరదేశి వెంకటేశ్వర్లు, బొంత వెంకటేశ్వరరావు ఆస్తి కొంత మేరకు, వి. కృష్ణమూర్తి ద్వారా అమ్మబడిన దొడ్డాక శ్రీనివాసరావు ఆస్తి మరొక మేరకు, పడమర : జిల్లా పరిషద్ రోడ్డు, ఉత్తరం : వి.కృష్ణ మూర్తి ద్వారా దొడ్డాక శ్రీనివాసరావుకు అమ్మిన స్థలం, దక్షిణం : దొడ్డాక కృష్ణ మూర్తి మరియు ఇతరుల ఆస్తి.**

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు రాా=ళీూబుూ× చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది: 15.08.2024
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్

'దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్' అని మహాకవి గురజాడ అన్నట్లు.. దేశమంటే విభిన్న భాషల, మతాల, సంస్కృతుల సంగమం. అంతకంటే ముందు దేశమంటే.. మనుషుల సందోహం. కలిసి మెలిసి బతకటం, కలిసి మెలిసి కదలటం. ఇదే మన స్వాతంత్ర్య పోరాటం మనకిచ్చిన వారసత్వం! కానీ ప్రస్తుత కాలంలో కొంతమంది చరిత్రను వక్రీకరించి, మనుషుల మెదళ్లలో మతాల పేరిట విషం, విద్వేషం నింపుతున్నారు. ఇలాంటి వాతావరణం మధ్య కూడా కొందరు మానవతా మూర్తులు సామరస్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాంటి కొందరు సహృదయులను పలకరిద్దాం... రండి!

దేశమంటే మనుషులోయ్ ...



తిరుమల తిరుపతి దేవస్థానానికి కాలినడకన ప్రయాణమైంది 58 ఏళ్ల మంగి నాగేశ్వరమ్మ. కడప జిల్లా మామండూరు గ్రామం నుంచి ఆమె బయల్దేరింది. అన్నమయ్య మార్గం గుండా తిరుపతి చేరుకునే కొంతమంది బృందం కూడా ఆమెతో ఉంది. అయితే మార్గమధ్యంలో ఒక్కసారిగా అధిక రక్తపోటుకు గురై స్పృహ తప్పి పడిపోయింది. సహాయం కోసం ఆమె కొడుకు చుట్టూ ఉన్న వారిని అభ్యర్థించాడు. ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు అక్కడే సెక్యూరిటీ విధుల్లో ఉన్న షేక్ అర్షద్ అక్కడికి చేరుకున్నాడు. వైద్య సహాయం కోసం ఆ పెద్దావిడని తన భుజాలపై ఎత్తుకుని 6 కిలోమీటర్ల దూరం నడిచాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న హిందూ మహిళని కాపాడిన ముస్లిం యువకుడు అంటూ అప్పట్లో ప్రధాన మీడియాలో వార్త కూడా వచ్చింది. ఇది జరిగి నాలుగేళ్లు కావస్తున్నా, ఇప్పటికీ చెప్పుకుంటున్నామంటే.. ఇక్కడ మతం కంటే ముందు మానవత్వం కనిపిస్తోంది.

❖❖❖

దసరా ఉత్సవాలకు మైదానం సిద్ధం చేస్తున్నారు కొంతమంది హిందూ యువకులు. అప్పుడు అక్కడికి కొంతమంది ముస్లిం యువకుల బృందం వచ్చింది. వారు కూడా మైదానం శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఉత్సవాల్లో కూడా చేయి చేయి కలపాలని వారంతా భావించారు. భోపాల్ కరోడ్ ప్రాంతంలో ఆరేళ్ల క్రితం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన ఫొటోలు అప్పట్లో ప్రసార మాధ్యమాల్లో బాగా వైరల్ అయ్యాయి. 'హిందూ-ముస్లిం భాయి భాయి' అన్న సామరస్య చిత్రానికి ఈ ఫొటోలు సరిగ్గా సరిపోయాయి.



❖❖❖

ఒకప్పుడు మత సంఘర్షణలతో అట్టుడికిపోయిన గుజరాత్‌లో ఇలాంటి సంఘటనే ఒకటి జరిగింది. తమిళనాడుకు చెందిన అబ్దుల్‌ఖుదా మహ్మద్ హనీఫ్ షేక్ గుజరాత్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని అక్కడే ఉంటున్నాడు. అతని స్నేహితుడు విజయ్‌కుమార్ తమిళనాడులోనే ఉండేవాడు. ఒకసారి గ్రామంలో ఆలయం నిర్మించాలని స్నేహితుడు హనీఫ్‌ని సాయం కోరాడు. హనీఫ్ వెంటనే స్నేహితున్ని రమ్మని ఆహ్వానం పలికాడు. ఇద్దరూ కలిసి గుజరాత్ వాపి నుంచి మెహసానా వరకు విరాళాలు సేకరించారు. రూ.3 లక్షలు పోగయ్యాయి. ఇక్కడ ఓ హిందువు, ఓ ముస్లిం ఆలయ నిర్మాణం కోసం చందాలు పోగేయ్యడమనే సామరస్య ఆరచణ మనకు కనిపిస్తోంది. 'మా గ్రామంలో హిందువులు, ముస్లింలు అంటూ ఎవరూ వేర్వేరుగా జీవించరు. ఇక్కడ అందరం స్నేహితుల్లా జీవిస్తాం. అందుకే అంత పెద్ద మొత్తం వసూలు అయ్యింది' అని అప్పుడు హనీఫ్ ఎంతో గర్వంగా చెప్పాడు.

❖❖❖

ఉత్తరప్రదేశ్ బిసాదా జిల్లాలో 70 మందికి చెందిన ఉమ్మడి ముస్లిం కుటుంబం నివసిస్తోంది. అక్కడికి కూతవేటు దూరంలోనే 55 ఏళ్ల మహ్మద్ అఖ్లాక్‌ని దూడను చంపాడన్న నెపంతో కొట్టి చంపారు. అంతటితో ఆగక అతని బంధువులపై ఊకుమ్మడి దాడి చేయడానికి ప్రయత్నించారు. సరిగ్గా అప్పుడే ఆ 70 మంది ముస్లిములను కొంతమంది హిందువులు రక్షించారు. 'ఆరోజు ఉదయం మాపైకి కొంతమంది గోరక్షక బృందం దాడి చేస్తుందని తెలిసి మేము చాలా భయపడిపోయాం. ఇంటి నుంచి పారిపోయి పక్క గ్రామంలోని మసీదులో తలదాచుకోవాలని చూశాం. కానీ, అది సాధ్యం కాలేదు. ఆ రోజు మా ఇళ్లకి పక్కనే ఉన్న హిందూ సోదరులు మమ్మల్ని రక్షించారు' అని అప్పట్లో 65 ఏళ్ల అబ్దుల్ మహ్మద్ వివరించాడు.

అతడి ఇంటి పక్కనే ఉన్న ముగ్గురు హిందూ యువకులు మూకదాడి నుండి ఈ కుటుంబాన్ని రక్షించాలని కంకణం కట్టుకున్నారు. తెల్లవారుజామున 2 గంటలకు మహిళలను, పిల్లలను, వృద్ధులను మోకాళ్లలోతు ఉన్న చెరువు గుండా గ్రామం దాటించే పని ఒక యువకుడు తీసుకున్నాడు. ప్రధాన రోడ్డు మీద కాకుండా ఇరుకైన సందుల గుండా మిగిలిన కుటుంబ సభ్యులను తన వాహనంలో గ్రామం దాటించాలని మరో యువకుడు బయల్దేరాడు. 'మొత్తం 70 మందిని రక్షించడానికి రెండు గంటల సమయం పట్టింది. మూడుసార్లు తిరిగాం. ఎట్టకేలకు ఆ కుటుంబం సురక్షితంగా బయటపడింది' అని ఆ యువకుల్లో ఒకరు ఆరోజు ఎంతో సంతోషంగా చెప్పాడు.

ఇలాంటి సంఘటనలు ఎన్నో.. దేశవ్యాప్తంగా ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉంటాయి. భారతదేశం నా జన్మభూమి అంటూ మనం చేసే ప్రతిజ్ఞకు ఆచరణ రూపం ఇదే! దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కులం, మతం, జాతి, లింగం, ప్రాంతాల వారీగా విడిపోయి కొట్టుకుచావడానికి కాదు; స్వాతంత్ర్య ఫలాలను స్వేచ్ఛగా అనుభవించే హక్కు ఈ దేశ పౌరులందరికీ ఉంది. 'దేశమంటే మట్టికాదోయ్.. మనుషులోయ్' అని చాటేందుకు ఈ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన ప్రతి ఒక్కరం ప్రతినబూనుదాం.





ముగ్గున్నెల జెండా







పింగళి వెంకయ్య తెలుగు బిడ్డ
మహనీయుని హస్తాలతో
పురుడు పోసుకున్న మువ్వన్నెల
జాతీయ జెండా!

త్రివర్ణ శోభితమై ఎగిరే జెండా
ఆంగ్లేయుల గుండెల్లో
ఫిరంగులు పేల్చిన జెండా
త్యాగధనుల ఫలితమై గుర్తుండ
గగన వీధుల్లో ఎగురుతుండ!

ప్రతి భారతీయుని కనుల నిండ
స్వాతంత్ర్య ఉత్సావాల పండగ
ఈ జెండాను చూస్తే శత్రువుల
గుండెల్లో దడ దడ!

భారతమాత మురిసిపోతుండ
ఎర్రకోటపై ఎగిరే జాతీయ జెండా
సమస్త భారతావనికి అండా ...
దండా ఈ మువ్వన్నెల జెండా !

– బోనగిరి. పాండురంగ, 83412 12132.

వీరుల త్యాగఫలం

ఎగురవేద్దాం స్వాతంత్ర్య జెండా
మురిపించే మువ్వన్నెల జెండా
వీరుల త్యాగ ఫలితమీజెండా
ఎగురవేద్దాం వినువీధుల నిండా
వర్తక వ్యాపారమంటు
దేశ సంపదను కొల్లగొడుతు
ఆంగ్లేయులు దేశాన్ని ఆక్రమించి
అష్టకష్టాలు పెడుతుండగా
సిపాయిల తిరుగుబాటు
ఝాన్సీ లక్ష్మీబాయి పోరుబాట
తాంతియాతోపె విజృంభణ
స్వతంత్ర పోరుకు ఊపిరూదగా
భగత్ సింగ్ ఉరికొయ్యకు వేలాడగా
చంద్రశేఖర్ ఆజాద్ ఆత్మార్పణతో
నేతాజీ సుభాష్ చంద్రబోస్ సైన్యంతో
బ్రిటిష్ వారికి బెదురు పుట్టగా
తిలక్ హోమ్ రూల్ ఉద్యమం
గాంధీ సహాయ నిరాకరణోద్యమం
దండి, క్విట్ ఇండియా ఉద్యమాలు
బ్రిటిష్ వారినెదిరించగా
ఎందరో వీరుల ఆత్మార్పణం
గాంధీ నెహ్రూ పటేల్ పోరాటం
స్వతంత్ర భారత అవతరణం
నేటి స్వేచ్ఛకు మూల కారణం

– ఆవుల చక్రపాణి యాదవ్, 99633 50973.

జెండా సందేశం

ఎగురుతుంది మన జెండా
ఎంచక్కా గర్వంగా
నింపుతుంది మది నిండా
దేశ భక్తి మురిపెంగా

రెపరెపలూ స్వేచ్ఛగా
ఆకాశమే హద్దుగా
మువ్వన్నెల ఘన జెండా
నవ్వుతోంది ముద్దుగా ...

చాటుతుంది మన జాతి
గౌరవాన్ని గొప్పగా
నేర్పుతుంది నీతి, ఖ్యాతి
అందరికీ వివరంగా

వినండీ! సోదరులారా!
మన జెండా సందేశము
కనండీ! స్నేహితులారా!
సమర యోధుల త్యాగము

– గద్వాల సోమన్న, ఎమ్మిగనూరు, 99664 14580

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68